# మాబడి

**పిల్లల పత్రిక**

**SCHOOL MAGAZINE**

**MONTHLY**

***NOVEMBER'19***















**జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం -ప్రచురణలు**

# ప్రముఖుల సందేశం



"మా మండలం లోని ZPHS రాజేశ్వరపురం పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయం. ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రారంభించిన 'మాబడి' ONLINE మాసపత్రిక విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మా మండలానికి ఇది ఏంతో గర్వకారణం."

– శ్రీ SVR పురుషోత్తం MEO, నేలకొండపల్లి .



"ZPHS రాజేశ్వరపురం పాఠశాల నుండి ప్రారభమైన 'మాబడి' మాస పత్రిక చాలా బావుంది. ఇందులో పిల్లల భాగస్వాములను చేయడం బాగా నచ్చింది. అందులో పోస్టర్ తయారీ గురించి వివరిస్తే బావుంటుందని నా అభిప్రాయం. ఈ పత్రికను అందరూ చదివేలా చూడండి."

– శ్రీ G.రతంగపాణి రెడ్డి SA, తెలంగాణ ప్రభుత్వ పాఠ్య పుస్తక రచయిత.



ఖమ్మం జిల్లా రాజేశ్వరపురం బడి నుండి వెలువడే "మాబడి" మాసపత్రిక నాకు చాలా బాగా నచ్చింది. దీనికోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ నా అభినందనలు. ప్రత్యేకంగా ప్రభుత్వ బడులలోని పిల్లలే ధ్యేయంగా వెలువడుతున్న పత్రికలో నేనూ భాగాస్వామి కావడం నాకు గర్వంగా వుంది.

– శ్రీ K. శ్రీనివాసాచారి PGHM, తెలంగాణ ప్రభుత్వ పాఠ్య పుస్తక చిత్రకారుడు.

# మా బడి

పిల్లల పత్రిక

SCHOOL MAGAZINE

సంపుటి:1 మాసపత్రిక సంచిక: 4

పేజీలు : 28 వెల : ఉచితం

## సంపాదకులు



**ఆకు(ఆదిత్య కుమార్), స్కూల్ అసిస్టెంట్**

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

## *గౌరవ సంపాదకులు*



*సి.హెచ్.లత, ప్రధానోపాధ్యాయురాలు,*

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా



*వి.వేణుగోపాల్ రాజు, స్కూల్ అసిస్టెంట్*

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం, ఖమ్మం జిల్లా

*Best compliments from*

***సర్పంచ్.శ్రీ.దండా పుల్లయ్య గారు మరియు SMC చైర్మన్ వై.నాగేశ్వర రావు గారు***

***జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం - ప్రచురణలు***

# లోపలి పేజీల్లో

ఈ నెలలో.......


- ✓ మా బడి గురించి...
- ✓ వింత ప్రపంచం
- ✓ నేనెవరో తెలుసా!
- ✓ మీకు తెలుసా?
- ✓ నింపండి-గెలవండి
- ✓ నేను గీసిన బొమ్మ
- ✓ हिंदी चुटकुले
- ✓ ఈ నెలలో మా బడిలో.....
- ✓ ఎవరు కనుగొన్నారో తెలుసా!
- ✓ నేను చేసిన ప్రయోగం
- ✓ సులభంగా గణితం నేర్చుకుందాం
- ✓ అద్భుత యంత్రం
- ✓ బొమ్మలు వేయడం ఎలా?
- ✓ గణిత శాస్త్రవేత్తలు – సేవలు
- ✓ తెలుసుకుందామా!
- ✓ స్పెషల్ స్టోరీ
- ✓ ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక..
- ✓ ఇంగ్లీషు లో మాట్లాడదాం రండి.
- ✓ కవితలు రాద్దాం రండి
- ✓ పదాలు పలుకుదాం ఇలా...
- ✓ కథ చెప్తతా .. ఊ కొడతావా...
- ✓ మెదడుకు మేత
- ✓ స్టూడెంట్ కార్నర్


చూశారా ఫ్రెండ్స్, ఎన్ని ఉన్నాయో కదా! ఇవన్నీ మీరందరూ తప్పక చదవండి. చదువుతారు కదూ!

ఇది మీ పత్రిక. మీ కోసమే రాయబడుతున్న పత్రిక.

నెల నెలా పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తారని ఆశిస్తూ....

ఇక చదవండి.....

# సంపాదకీయం

## హలో ఫ్రెండ్స్!

బావున్నారా! అక్టోబర్ నెలలో మనందరం ఏంతో ఉత్సాహంగా బతుకమ్మ, దసరా, దీపావళి వేడుకలను జరుపుకున్నాం. బోలెడు సెలవులు వచ్చాయి. సెలవులలోనే మనందరం మన బాపూజీ యొక్క 150వ జయంతిని అక్టోబర్ 2న జరుపుకున్నాం. ఆ సందర్భంగా మనం "ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్" ని నిషేధించుకున్నాం. అలాగే అక్టోబర్ 15 న మన భారత రత్న, అణ్వస్త్ర పితామహుడు అయిన డాక్టర్ APJ అబ్దుల్ కలాం గారి జయంతిని ఐక్యరాజ్యసమితి "ప్రపంచ విద్యార్థి దినోత్సవం"గా ప్రకటించడం మనందరం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా వారికి మనదరి తరఫున పుష్పాంజలి. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ దాకా సాగింది ఆయన ప్రస్థానం. విద్యార్థులంతా కలాం గారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను సాకారం చేయాలి. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ఇరుగు పొరుగు వారితో కలిసి ఆనందంగా కులమతాలకతీతంగా బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలను జరుపుకున్నాం. తద్వారా మన ఐకమత్యాన్ని చాటుకున్నాం. అలాగే ఈ పత్రిక నుండి కూడా కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటారు. అందుకే ఈ చిన్ని పుస్తకాన్ని మీరు తప్పక చదవాలి.

ఆ ఎప్పుడూ వుండేవే కదా! అంతకంటే ఏముంటాయీ అని అనుకోకండి. చదివితే కదా మనకు తెలిసేది. మన బడులలోని పిల్లలకు ప్రపంచ జ్ఞానాన్ని కొంతైనా తెలియచేయటానికి ప్రయత్నం చేద్దాం. ఇందులో భాగంగా నేను మా బడి పిల్లల్ని ఈ పత్రికలో భాగస్వాములను చేసాను. త్వరలో మిమ్మల్ని కూడా భాగస్వాములను చేయబోతున్నాను. అందుకే అందరూ తప్పక చదవండి. నచ్చిన వాటి గురించి, నచ్చని వాటి గురించి అందరితో చర్చించండి. అలా చేయడం వలన మీకు ఏంతో మంది ఫ్రెండ్స్ అవుతారు.

అన్నట్టూ, మరచిపోయాను. మనందరం దీపావళి రోజున టపాకాయలు కాల్చాం కదా. దాని ద్వారా మనం పర్యావరణానికి కొంతైనా హాని చేసాం. దానికి బదులుగా మనం తప్పక మన పరిసరాల్ని శుభ్రంగా ఉండేటట్లు చూసి పర్యావరణాన్ని కాపాడుకుందాం. మీకు తెలుసు కదా రాష్ట్రమంతటా అక్టోబర్ నెలలో "డెంగ్యూ" జ్వరంతో కొన్ని వేల మంది బాధ పడ్డారు. దానికి కారణం పరిసరాలలో మురుగు నీరు నిల్వ ఉండడమే. కాబట్టి మనందరం మన పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. అప్పుడు రోగాలు మన దరి చేరవు. అలా చేస్తే మనం కష్టపడి సంపాదించింది వైద్యానికి పెట్టకుండా దాచిపెట్టుకోవచ్చు. ఆలోచించండి.

పరిసరాల పరిశుభ్రతకు మహాత్ముడు ఏంతో విలువనిచ్చే వారు. మనం కూడా "స్వచ్ఛ భారత్"లో భాగస్వాములమై, పర్యావరణానికి హాని చేసే "ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్" ను పూర్తిగా మానివేయడానికి కృషి చేద్దాం.


సమిష్టి భాగస్వామ్యంతో ఎన్నో అద్భుతాలు సాధించవచ్చు. ఈ మహాత్ములు కన్న కలలను నిజం చేద్దాం.

ఫ్రెండ్స్ మీకు ఇవన్నీ చెప్పి బోరుకొట్టించానా! **మీకో శుభవార్త. ఈ నెలలో మీ కోసం ఒక పేజీని కేటాయించాను . మీరు రచనలతో సిద్ధంగా వుండండి. ఈ పత్రికను చదివిన చాలామంది "ఇందులో కేవలం మీ బడిలోని వారి రచనలు మాత్రమే ఉంటున్నాయి కదా, మాకూ అవకాశం ఇస్తే బావుంటుంది" అని అభిప్రాయం వెలిబుచ్చారు. తప్పక వారి కోరిక ఈ నెల నుండి నెరవేరుతుంది. ఇది మీ పత్రిక. మీకోసమే రాయబడుతున్న పత్రిక.**

ఈ పుస్తకాన్ని మీ ముందుకు తీసుకు రావడంలో సహాయ పడిన శ్రేయోభిలాషులకు, రచయితలకు జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

మీకు ఎంతో కొంత ఉపయోగపడుతుందనే నమ్మకంతో..........

**మీ**





ఆకు

# మా బడి గురించి .........





మిత్రులందరికీ హృదయపూర్వక నమస్కారములు,

అక్టోబర్ 'మాబడి' మ్యాగజైన్ కు లభించిన ఆదరణ మాలో మనోధైర్యాన్ని బాగా పెంచింది. కాకపోతే సెలవుల కారణంగా పిల్లలకు అందడంలో కొంత ఇబ్బంది కలిగింది. అయినప్పటికీ ప్రతిఒక్కరూ పిల్లలకు అందించడానికి వారి వారి ప్రయత్నాలు చేసారు. వారందరికీ ధన్యవాదములు. అంతే కాదు రోజురోజుకీ మా బాధ్యత కూడా పెరుగుతుందని చెప్పవచ్చు. పత్రికపై మీ స్పందన పెరగడం మాకు ఆనందదాయకం. ఎంతో మంది ఫోన్ల ద్వారా, మెసేజ్ ల ద్వారా వారి స్పందనలు తెలుపుతున్నారు. వారందరికీ మా స్టాఫ్ మరియు పిల్లల తరఫున కృతజ్ఞతలు. అలాగే మిమ్మల్ని కూడా త్వరలో భాగస్వాములను చేయబోతున్నాం. మీ అమూల్యమైన సలహాలు సూచనల కోసం ఎదురుచూస్తున్నాం. మీ అభిరుచులకు అనుగుణంగా మా పత్రికను తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాను.

ఇక పోతే మా బడి గురించి...

మాది ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. మా బడిలో ప్రతి నెలా రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తుంటాము.

మా బడిలో 6 నుండి 10 తరగతుల వరకు తెలుగు మీడియం మరియు 6వ తరగతి ఇంగ్లీష్ మీడియం వున్నాయి. ప్రతి సంవత్సరం 10వ తరగతి లో 95% పైగా ఉత్తీర్ణత సాధిస్తున్నాం.

పుస్తక పఠనం వలన పిల్లలలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ సంచికను ప్రారంభించాము. మీ అందరి ఆశీస్సులతో ఈ మాస పత్రికను ఇంకా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని హామీ ఇస్తున్నాను.

మీ స్పందన కోసం ఎదురుచూస్తూ........

మీ **లత**

ప్రధానోపాధ్యాయురాలు

# వింతప్రపంచం




సేకరణ:
హాలిక, 8వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం జిల్లా.


## ఆహా ఇవి ఎంత వింతగా ఉన్నాయో కదా......

ప్రపంచలోనే అత్యంత పొడవు, పొట్టిలలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన వాటిలో కొన్నింటిని ఇక్కడ ఇస్తున్నా. వాటి గురించి తెలుసుకొని ఆనందించండి. మీరూ ఏదోఒక దానిలో గిన్నిస్ రికార్డ్ కోసం కష్టపడతారు కదూ...



ప్రపంచంలోనే అతి పొట్టి వ్యక్తి చంద్ర బహదూర్, ప్రపంచంలోనే అత్యంత పొడవైన సుల్తాన్ కోసేన్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చి వరల్డ్ రికార్డ్ నెలకొల్పారు. కేవలం 54.6సెం.మీ(సుమారు 21 ½ అంగుళాలు) మాత్రమే ఉన్న బహదూర్ 251సెం.మీ(సుమారు 8 అడుగుల 3 అంగుళాలు) పొడవున్న సుల్తాన్ కోసేన్‌కి షేక్ హ్యాండ్ ఇవ్వడం ప్రపంచాన్నే అబ్బురపరిచింది. ఈ రికార్డుకు లండన్ వేదికగా నిలిచింది.






ఏంటీ చిన్న పిల్ల నిలబెట్టి ఎత్తును కొలుస్తున్నారు అనుకుంటున్నారా! ఐతే మీరు పొరబడ్డట్టే. చిన్న పిల్లేం కాదు. 19 సంవత్సరాల గృహిణి. మన దేశంలోని నాగ్‌పూర్‌కి చెందిన జ్యోతి(19) ప్రపంచంలోనే అతి చిన్న మహిళగా గిన్నిస్ వరల్డ్ రికార్డు లోకి ఎక్కింది. జ్యోతి ఎత్తు కేవలం 24.7 ఇంచులు మాత్రమే.



ఇదేంటీ ఇదేదో కొత్త రకం టోపీ అనుకుంటున్నారా! టోపీ కాదండీ... అతని జుట్టే. జపాన్ కు చెందిన ఫ్యాషన్ డిజైనర్ కజుహిరో వతానబే ప్రపంచంలోనే అత్యంత పొడవైన జుట్టు(స్పైక్) గల వ్యక్తిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పాడు. 2013లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రచురించిన ఎడిషన్ కోసం ఇలా ఫోటోకు పోజులిచ్చాడు. గిన్నిస్ బుక్ అధికారుల లెక్క ప్రకారం ఇతని జుట్టు 3 అడుగుల 8.6 అంగుళాల పొడవు ఉంది. అంతే కాదండోయ్... అతని పది సంవత్సరాల కూతురు కూడా తన జుట్టును తండ్రి రికార్డుకు మించి పెంచుతానని ప్రతిజ్ఞ చేసింది. మీరూ ప్రయత్నిస్తారా......


# నేనెవరో తెలుసా!



ఆకు(ఆదిత్య కుమార్), SA
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.

**డియర్ ఫ్రెండ్స్!**
**ఈ శీర్షికలో ప్రతి నెల ఒక మూలకం తన గురించిన ఆసక్తి కర విషయాలను మనతో పంచుకుంటుంది. వాటిలో కొన్ని మనకు తెలిసినవి ఉండవచ్చేమో! కానీ తెలియనివి ఇంకొన్ని ఉండవచ్చుగా! చదివితేనే కదా తెలిసేది. కాబట్టి మీరు చదివి మీ అభిప్రాయాలు చెప్పండి.**

హలో ఫ్రెండ్స్! నేను మీకు ఉపయోగపడే నెంబర్ 4 మూలకాన్ని. అదేనండీ! బెరిలియం ని. నా పరమాణు సంఖ్య 4. మూలకాల ఆవర్తన పట్టికలో రెండవ గ్రూపు మరియు రెండవ పీరియడ్ కు చెందిన S బ్లాక్ మూలకాన్ని. నా సంకేతము బి ఈ. నేను క్షార మృత్తిక లోహాల సమూహానికి చెందిన మూలకాన్ని. నా యొక్క పరమాణు సంఖ్య 4. ఈ విశ్వంలో లో అరుదుగా లభించే మూలకాన్ని. విలువైన రత్నాలు, వైడూర్యం, మరకతం మరియు ఒక జాతి నీలము నన్ను కలిగి ఉన్నాయి. ఫ్రెడ్రిక్ ఓలర్ 1828 లో మెటాలిక్ పొటాషియం ను బెరీలియం క్లోరైడ్ తో చర్య జరపడం వలన నన్ను వేరు చేయగలిగారు. 1898 లో బెరీలియం ఫ్లోరైడ్ సోడియం ఫ్లోరైడ్ ల మిశ్రమాన్ని నేరుగా విద్యుత్ విశ్లేషణ చేసి శుద్ధమైన నన్ను సృష్టించారు. నా యొక్క ముఖ్యమైన ఖనిజాలు బెరెల్, బెట్రాం టైట్‌లు మన దేశము,అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, మడగాస్కర్ లలో దాదాపు 4 లక్షల టన్నుల నిల్వలు ఉన్నాయి. నేను బూడిద రంగు లో వుంటాను. గది ఉష్ణోగ్రత వద్ద పెళుసుగా ఉండే లోహాన్ని. నాయొక్క రసాయన లక్షణాలు కొంతవరకు అల్యూమినియంతో సమానంగా ఉంటాయి.



ప్రొఫెసర్ Louis Nicolas Vauquelin FRS(For)HFRSE (16 మే 1763 - 14 నవంబర్ 1829) ఒక ఫ్రెంచ్ ఔషధ నిపుణుడు మరియు రసాయన శాస్త్రవేత్త. క్రోమియంను మరియు నన్ను(బెరిలియం) కనుగొన్నాడు. నా సమ్మేళనాలు తీపి రుచి వున్నందున ఈయన నాకు గ్లుసినియం(Greek *glykys* = sweet)అని పేరు పెట్టాడు మరికొందరు బెరిల్ రత్నం ఆధారంగా బెరిలియం అనే పేరును ఇష్టపడ్డారు అప్పటినుండి ఇది అధికారిక పేరైంది.




తర్వాత ఫ్రెడరిక్ వోహ్లర్ [57] మరియు ఆంటోయిన్ బస్సీ [58] 1828 లో నన్ను(బెరిలియంను) బెరిలియం క్లోరైడ్($BeCl_2$)తో, పొటాషియం(K) యొక్క రసాయన చర్య ద్వారా స్వతంత్రంగా వేరుచేశారు.



$$BeCl_2 + 2\,K \rightarrow 2\,KCl + Be$$

బెరిల్ నా యొక్క సమ్మేళనం, నన్ను సాధారణంగా బెరిల్ నుండి సంగ్రహిస్తుంది. బెరిల్ యొక్క విలువైన రూపాలు పచ్చ, మోర్గానైట్ మరియు ఆక్వామెరైన్. దీన్ని(బెరిల్ ని) పీల్చినప్పుడు తీవ్రమైన విష ప్రభావాలతో కూడిన క్యాన్సర్ కు తద్వారా న్యుమోనిటిస్‌కు దారితీస్తుంది. ఈ రత్నాలను మైనింగ్, హ్యాండ్లింగ్ మరియు శుద్ధి చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి. ప్రక్క పటంలో 1. golden beryl crystal 2. heliodore. 3. emerald 4. aquamarine 5. Morganite


అన్నట్టూ మరచిపోయాను. మీ శరీర భాగాలను ఎక్స్ రే, స్కానింగ్ ల ద్వారా ఎలా చూస్తారో,మమ్మల్ని వర్ణపటాల ద్వారా అలా చూస్తారు. నా ఫోటోలను చూడండి.



**బెరిలియం వర్ణపటరేఖలు**





ఎలక్ట్రాన్ షెల్




స్ఫటిక నిర్మాణం


## ఆవర్తన పట్టికలో నా స్థానం:




## మీ నిత్య జీవితంలో నేను:

**నన్ను నిత్య జీవితంలో ఎక్కడెక్కడ ఎలా వాడతారో చూడండి.**





- జేమ్స్ వెబ్ టెలిస్కోప్‌తో సహా హై-స్పీడ్ విమానం, గైడెడ్ క్షిపణులు, అంతరిక్ష నౌక మరియు ఉపగ్రహాలలో రక్షణ మరియు ఏరోస్పేస్ పరిశ్రమలలో తేలికపాటి నిర్మాణ భాగాలకు నన్ను(బెరిలియం) ఉపయోగిస్తారు. జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్ [81] దాని అద్దాల కోసం 18 షట్కోణ బెరిలియం విభాగాలను కలిగి ఉంటుంది.



- రేడియో సమాచార ప్రసారాలు మరియు శక్తివంతమైన (సాధారణంగా సైనిక) రాడార్ల రంగాలలో, ట్రాన్స్మిటర్లలో అధిక స్థాయి మైక్రోవేవ్ శక్తిని ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే అత్యంత అయస్కాంత క్లైస్ట్రాన్లు, మాగ్నెట్రాన్లు, ట్రావెలింగ్ వేవ్ ట్యూబ్‌లు మొదలైనవాటిని ట్యూన్ చేయడానికి నాతో(బెరిలియంతో) తయారు చేసిన చేతి పరికరాలను ఉపయోగిస్తారు.




- అమెరికాలో ఉపయోగించే నాలో(బెరీలియంలో) బెరిలియం-రాగి మిశ్రమాలు సుమారు 80 శాతం ఉన్నాయి. ఈ మిశ్రమాలు బలమైనవి, కఠినమైనవి మరియు అయస్కాంతమైనవి; అవి మంచి విద్యుత్ మరియు ఉష్ణ వాహకాలు, మరియు అవి తుప్పు పట్టవు.






ఏరోస్పేస్, ఆటోమొబైల్, కంప్యూటర్, డిఫెన్స్, మెడికల్, టెలికమ్యూనికేషన్స్ మరియు ఇతర ఉత్పత్తుల కోసం కనెక్టర్లు, స్ప్రింగ్‌లు, స్విచ్‌లు మరియు ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ పరికరాల యొక్క ఇతర భాగాలను తయారు చేయడానికి నా మిశ్రమాలను ఉపయోగిస్తారు.





- CANDU (కెనడా డ్యూటెరియం యురేనియం) అనేది భారీ-నీటి రియాక్టర్, ఇది విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తారు. రియాక్టర్ల ఇంధన కల్పనలో నన్ను ఉపయోగిస్తారు.

- జాతిపచ్చను ఇంగ్లీష్ లో 'ఎమరాల్డ్' అంటారు. ఎమరాల్డ్ బెరెల్ కుటుంబంలో గ్రీన్ వెరైటీ, అల్యూమినియం, నా(బెరిలియం) తొలుకూ సిలికేట్ తో ఉంటుంది. దీర్ఘచతురస్రాకారం (Rectangle), స్టెప్ కట్ అనేదాన్ని ఎమరాల్డ్ కి సాధారణంగా ఉపయోగిస్తారు. పచ్చను మరకతం అని కూడా అంటారు.





కొలంబియా, బ్రెజిల్, జాంబియా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఇరాన్, రష్యా, ఈజిప్ట్, ఇండియా, ఆఫ్రికా, దేశాలలోని గనుల్లో దొరుకుతాయి. వీటన్నింటిలో కొలంబియన్ ఏమరాల్డ్స్ ఉత్తమమైనవిగా చెప్పబడుతున్నాయి. ప్రపంచంలోని ఏమరాల్డ్స్ లో తొంభై శాతం ఈ కొలంబియన్ గనుల నుండే వస్తున్నాయి.



నమ్మకం: లోపాలు లేని జాతిపచ్చ సంపదను, ఆరోగ్యాన్ని జ్ఞానాన్ని అందిస్తాయి. జాతిరత్నం జ్ఞాపకశక్తిని పెంచడమేకాదు, ధరించిన వ్యక్తి చదువు పట్ల ఏకాగ్రత ఏర్పడేలా చేస్తుంది. ఎమరాల్డ్ నుండి ఆకుపచ్చ కిరణాలు బయటకు వెదజల్లబడతాయి. కాబట్టి ఆరంగు మూత్రపిండాలు, ప్రేగుల మీద, కాలేయం మీద పనిచేసి ఆరోగ్యస్థితిని మెరుగు పరుస్తుంది. అంతేకాక శ్వాసప్రక్రియ సరిగా జరగడం, ఏకాగ్రత కలగడం,ఇన్ సోమ్నియా, డీసెంట్రీ, డయేరియా, ఆస్తమా, అల్సర్ వ్యాదులనుండి దూరం కావడం జరుగుతుంది.

**ఇంకా అనేక పారిశ్రామిక వినియోగాలున్నాయి.**

మీ **బెరీలియం**



# నేనుగీసినబొమ్మ



ఈ శీర్షిక కేవలం మా పాఠశాల విద్యార్థులకు మాత్రమే. మా పాఠశాలలో ౬ నుండి 10వ తరగతి వరకు చదువుతున్నవారు వారి మనసుకు నచ్చిన బొమ్మను వేసి, రంగులు దిద్ది వారి తరగతి ఉపాధ్యాయుని ద్వారా పంపితే, బాగున్నవి ప్రచురించడం జరుగుతుంది. బాగా వేసిన వారికి బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది.










# నింపండి –గెలవండి 4

ఈ శీర్షిక కేవలం రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే. 6 నుండి 10 వ తరగతి చదివే వారు మాత్రమే అర్హులు. మీరు చేయవలసిందల్లా క్రింది పజిల్ ను మీ స్వదస్తూరితో నింపి, మీ పేరు, తరగతి, స్కూల్ పేరు, ఊరు రాసి మీ పాఠశాల ఉపాధ్యాయుని ద్వారా మాకు ప్రతినెలా 27 వ తేదీ వరకు అందేలా పంపాలి. సరైన జవాబు రాసిన వారికి 100 రూపాయల బహుమతి ఇవ్వబడును. ఒక్కరి కంటే ఎక్కువ మంది సరైన జవాబు రాస్తే లాటరీ ద్వారా విజేతను ఎంపిక చేస్తాం. మరెందుకు ఆలస్యం.. పుస్తకం, పెన్ను తీసుకొని నింపండి…గెలవండి….

## నింపండి గెలవండి



మాణిక్య రావు

**బహుమతి**

**100 రూపాయలు**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | ■ | 3 | | | 4 | | ■ |
| | ■ | ■ | | ■ | 5 | | ■ | ■ | | ■ | 6 |
| | ■ | 7 | ■ | 8 | ■ | ■ | 9 | | ■ | ■ | |
| 10 | | | ■ | | ■ | 11 | ■ | ■ | 12 | | |
| | ■ | ■ | ■ | ■ | 13 | | | ■ | | ■ | ■ |
| 14 | | 15 | ■ | 16 | ■ | | ■ | ■ | 17 | 18 | |
| ■ | ■ | | ■ | ■ | 19 | ■ | 20 | | ■ | | ■ |
| 21 | | | ■ | ■ | | ■ | ■ | ■ | 22 | | |
| | ■ | ■ | ■ | 23 | | | | ■ | ■ | | ■ |
| 24 | | 25 | | ■ | | ■ | ■ | 26 | ■ | | ■ |
| ■ | ■ | | ■ | 27 | | ■ | 28 | ■ | 29 | ■ | 30 |
| 31 | | | ■ | | ■ | 32 | | | | | |


### నిలువు:

1. 'అత్యంతము 'ఏ సంధి? (6) 2. మన తల ముందుభాగంలో ఉండే జ్ఞానేంద్రియం (2) 3. ఆభరణాలకు ఉపయోగించే లోహం (2)
4. మైసూరు పులిగా ప్రసిద్ధి గాంచిన సుల్తాన్ .( 2)
6. 'గెలుపు' ఆంగ్లంలో (3) 7. వస్తువుపై గల భూమ్యాకర్షణ బలం (2)
8. 'आना' का विलोम शब्द (2)
11. 'नकली' का विलोम शब्द (3) 12. Opposite of 'stand' (3)
15. సమ్మక్క సారక్క జాతర జరిగే ప్రాంతం కింది నుండి పైకి (3)
18. 'ప్రత్యుత్తరం' ఆంగ్లంలో (5)
19. ……….-2, -1, 0, 1, 2 ……… లకు పేరు (5)
21. ఖమ్మంలో ప్రవహించే నది (3)
25. కంప్యూటర్ ని ____ యంత్రం అని కూడా అంటారు (3)
27. హాని (2)
28. 'పర్వతం' పర్యాయపదం (2) 29. 'సట్లెజ్ నదికి ఉపనది' (2)
30. భిన్నం లో పైన వుండేది (2)

### అడ్డం

1. "ప్రతి వారికి ఒక ప్రతి ఉచితం" లో వున్న అలంకారం (5)
3. ఊపిరితిత్తులలోని గాలితో మాటలను సృష్టించేది (5)
5. లంబకోణ త్రిభుజంలో లంబకోణానికి ఎదురుగా గల భుజం (2)
9. 'बहन' का पुल्लिंग शब्द (2) 10. "తనువు" పర్యాయపదం (3) 12. 'పాపం' ఆంగ్లంలో (3) 13. "దీని యొక్క" హిందీ లో (3)
14. 'contempt' అర్థం తెలుగులో (3) 16. "सफलता" में प्रत्यय (1) 17. 'ప్రయత్నం' ఆంగ్లంలో (3) 20. '64' ను '8' యొక్క ___ అంటారు. (2)
21. 'మబ్బు' కుడి నుండి ఎడమకు (3) 22. 'make a choice from a range of possibilities' అని అర్థం వచ్చే పదం ఆంగ్లంలో (3) 23. సంభవం కానిది (4)
24. "పేద+ఆలు=పేదరాలు" ఏ సంధి (4). 26. $\pi r^2$ లో $\frac{22}{7}$ విలువ గలది (1) 27. మొదటి రెండవ వెన్నుపూసల మధ్య బొంగరపు ___ వుంటుంది. (2)
31. ఉత్తర భారతదేశములో గంగానది యొక్క అతిపెద్ద ఉపనది(3) 32. మన దేశంలో "ఎం.ఎస్.స్వామినాథన్" గారిని దీనికి పితామహుడు అంటారు. (3)

**మంచిమాట**



చదువుతోపాటు పెద్దల పట్ల వినయంగా ఉండడం కూడా నేర్చుకోవాలి

- జవహర్‌లాల్ నెహ్రూ



టి.దుర్గాదేవి,PET

జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం

# ఈ నెలలో మా బడిలో .........

**ఈ శీర్షికలో ఈ నెలలో మా బడిలో జరిగిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుంది. ఇవి ఇతరులకు ప్రేరణనిస్తాయని మా ఉద్దేశ్యం. అలాగే మా పిల్లల్లో కూడా అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలనే ఆసక్తిని పెంచవచ్చని మా అభిప్రాయం**



రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా 31.10.19 (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా) న పాఠశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ

మా బడికి గ్రామ వాస్తవ్యులు శ్రీ y.హనుమంతు మరియు శ్రీ వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గార్లు ప్రింటర్ ని బహుకరించగా శ్రీ దండా పుల్లయ్య గారి ఆధ్వర్యంలో దానిని ప్రారంభించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లత గారు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. దాతల సహకరిస్తే ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా HM గారు తెలియజేసారు.



మార్చి 2020 లో పదవ తరగతి పరీక్షలు వ్రాయబోయే విద్యార్థుల తల్లిదండ్రులతో 05.11.19 న HM గారి అధ్యక్షతన బడిలో సమావేశం నిర్వహించడం జరిగింది. పరీక్షలకు కొన్ని నెలలే ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అలాగే అందరూ ఉత్తీర్ణులైయ్యేలా మేము కృషి చేస్తామని HM గారు చెప్పారు.







**(PCRA) PETROLEUM CONSERVATION RESEARCH ASSOCIATION** వారు online లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాఠశాల స్థాయిలో యమున,IX Class ప్రథమ బహుమతి పొంది HM గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. త్రివేణి IX,ద్వితీయ బహుమతిని పొందారు. చిత్రలేఖనం లో స్పందన X, వేణు X, క్విజ్ లో సమీరా X, పూజిత X లు బహుమతులను గెలుచుకున్నారు.

# ఎవరు కనుగొన్నారో తెలుసా?



సంధ్య, 8వ తరగతి,
జి.ప.ఉ.పా.రాజేశ్వరపురం.ఖమ్మం


## జ్వరమానిని పుట్టిందిలా......




**హలో ఫ్రెండ్స్,**

ఈ మధ్య మన రాష్ట్రమంతా జ్వరాలతో వణికిపోతుంది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ డెంగ్యూ మరియు విష జ్వరాలతో సతమతమౌతున్నారు. మీరు డాక్టర్ దగ్గరికి వెళ్ళగానే ముందుగా మీ చేయి పట్టుకొని శరీరం వేడిగా ఉందా! లేదా చల్లగా ఉందా! అని చూస్తారు. ఐతే మీ శరీర ఉష్ణోగ్రతను ఖచ్చితంగా కొలిచేందుకు సాధారణంగా నన్ను (జ్వరమానిని) ఉపయోగిస్తారు. నాకే క్లినికల్ థర్మామీటర్ అని మరో పేరు కూడా వుంది. నా ద్వారా మీ జ్వర స్థాయిని కచ్చితంగా తెలుసుకోగలుగుతున్నారు. నన్ను వాడడం, శుభ్రపరచడం చాలా తేలిక అంతేకాక అందుబాటు ధరలలోనే వుంటాను. ఆరోగ్య జీవనానికి అవసరమైన వైద్య సాధనాలలో ప్రతి ఇంటిలో కచ్చితంగా ఉంచుకోవలసిన చౌకైన, ఉత్తమమైన వైద్య పరికరాన్ని. సాధారణంగా చేతిని పట్టుకోవడం ద్వారా, లేదా పొట్ట వద్ద, లేదా నుదుటి వద్ద చేత్తో తాకటం ద్వారా జ్వర స్థాయిని అంచనా వేస్తుంటారు, కానీ ఈ పద్ధతిలో జ్వరం స్థాయి కచ్చితంగా ఇంత ఉందని చెప్పటం కష్టం. అదే నన్ను ఉపయోగిస్తే ఖచ్చితంగా కనుక్కోవచ్చు.


**ఇంతకీ నన్ను ఎవరు కనుగొన్నారో తెలుసా!**






1866 లో, సర్ థామస్ క్లిఫోర్డ్ ఆల్బట్ (1836-1925) పాకెట్ సైజ్ మరియు ఆరు అంగుళాలు వున్న నన్ను(క్లినికల్ థర్మామీటర్‌ను) కనుగొన్నాడు, దీని ద్వారా శరీర ఉష్ణోగ్రత తెలుసుకోవడానికి ఐదు నిమిషాలు పట్టేది.

20 వ శతాబ్దంలో తయారు చేయబడినవి మెర్క్యూరీ-ఇన్-గ్లాస్ థర్మామీటర్లు. అవి ఖచ్చితమైనవి మరియు సున్నితమైనవి, పాదరసం స్థాయి చాలా వేగంగా పెరిగే ఇరుకైన స్థలాన్ని కలిగి ఉంటాయి. ట్యూబ్‌లోని ఒక నొక్కు పాదరసం కింది బల్బు లోనికి పడకుండా చేస్తుంది.




నన్ను ఆసుపత్రులలో వైద్యులు ఉపయోగిస్తారు, కాబట్టి డాక్టర్ థర్మామీటర్లు లేదా మెడికల్ థర్మామీటర్లు అని కూడా పిలుస్తారు. నేను ప్రయోగశాల థర్మామీటర్ కన్నా భిన్నంగా ఉంటాను. ప్రయోగశాల థర్మామీటర్ మీద ఉన్న గుర్తులు, నా(జ్వరమానిని) మీద గల గుర్తులు వేరువేరుగా ఉంటాయి.

నా(జ్వరమానిని) మీద గుర్తులు స్కేలుకు రెండువైపులా ఉంటాయి. నా మీద రెండు రకాల స్కేళ్ళు గుర్తించబడి ఉంటాయి. ఒకటి $35^{0}$ నుండి $42^{0}$ ల వరకు ఉంటుంది దీనిని **సెల్సియస్ స్కేలు($^{0}$C)** అంటారు. మరొకటి $94^{0}$ ల నుండి $108^{0}$ ల వరకు ఉంటుంది. దీన్ని **ఫారన్ హీట్ స్కేలు($^{0}$F)** అంటారు. జ్వరాన్ని సాధారణంగా ఫారన్ హీట్ డిగ్రీలలో కొలుస్తారు. మీ శరీర ఉష్ణోగ్రత సాధారణంగా $98.4^{0}$ F లేదా $37^{0}$C గా ఉంటుంది. ఒక రోజులో వేర్వేరు సమయాల్లో శరీర ఉష్ణోగ్రతలో కొంత మార్పు ఉండవచ్చు.

మీ శరీరం యొక్క సాధారణ ఉష్ణోగ్రత (37°C,లేదా 98.4°F) కంటే మించి ఉంటే ఆ స్థితిని జ్వరం (ఆంగ్లం: Fever) అంటారు. మీ శరీరంలోని సహజమైన రోగనిరోధక శక్తి రోగాల వైరస్‌లతో, బాక్టీరియా, ఫంగస్ లాంటి వాటితో జరిపే పోరాటంలో, శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. శరీర ఉష్ణోగ్రత 98.4 డిగ్రీస్ ఫారిన్ హీట్ దాటితే మీ శరీరంలో ఇన్‌ఫెక్షన్‌తో అంతర్యుద్ధం కొనసాగుతున్నదన్నమాట.




మీకు జబ్బు చేసినప్పుడు లేదా జ్వరం వచ్చినప్పుడు ఉష్ణోగ్రత $100^{0}$ ఫారెన్హీట్ కన్నా ఎక్కువగా ఉండవచ్చు. నా యొక్క కొనను నోటి లోపల నాలుక కింద సంచుల వంటి ఖాళీనందు లేదా చంక క్రింద లేదా పాయువు ద్వారా పురీషనాళంలో కొంత సేపు ఉంచడం ద్వారా మీ శరీర ఉష్ణోగ్రతను



తెలుసుకుంటారు. మీ శరీర ఉష్ణోగ్రతను తెలుసుకునేందుకు సాధారణంగా పాదరసంతో ఉన్న వాటిని ఉపయోగిస్తున్నారు. వీటిని ఉపయోగించే ముందు పాదరసం ఉన్న బల్బు కొనను కిందకు ఉంచి పై భాగాన్ని చేతితో పట్టుకొని నెమ్మదిగా కొన్నిసార్లు కిందికి విదిలించి నట్లయితే పాదరసం బల్బులోనికి దిగుతుంది. అప్పుడు నోరును తెరవమని నాలుకను పైకెత్తమని నోటిలో నాలుక కింద పాదరసంతో ఉన్న బల్బు కొనను ఉంచాలి. నా పై



ఎక్కువ ఒత్తిడి కలగకుండా నోటిని నెమ్మదిగా మూయమని చెప్పాలి. ఎందుకంటే దంతాలకు నొక్కుకొని నేను ఎక్కువ ఒత్తిడికి గురై పగిలిపోవచ్చు, కావున కొంచెం జాగ్రత్తగా వాడాలి. కచ్చితమైన ఫలితాల కోసం పెదవులను మూసి నోటిలోపల నన్ను కనీసం 3 నిమిషాలు ఉంచాలి. ఈ సమయంలో నోరు తెరవకూడదు, ఊపిరిని ముక్కుతో మాత్రమే తీసుకోవాలి. నన్ను నోటి నుంచి బయటికి తీసిన తరువాత ఉష్ణోగ్రత ఎంత ఉందో చూసుకొని చల్లని ఆల్కహాల్ తో గానీ, సబ్బు నీటితో గానీ శుభ్రం చేసుకోవాలి. శరీర ఉష్ణోగ్రతను దీనితో కొలిసినప్పుడు గాజు బల్బు లో పాదరసం వేడెక్కి, గొట్టంలోని పాదరసం పైకి ఎగబాకుతుంది. గాజు బల్బు దగ్గర గాజు గొట్టంలో ఒక నొక్కు వుంటుంది. ఇది నన్ను నోటి నుండి వెలుపలికి తీసినప్పుడు పాదరసం కిందికి రాకుండా ఆపుతుంది. గాజు బల్బులోనికి పాదరసం రావాలంటే మీరు చేతితో నన్ను విధించాలి. ప్రతి వాడకానికి ముందు మరియు తరువాత, మద్యంతో లేదా ఆల్కహాల్ తో నన్ను శుభ్రం చేయాలి.

ఈ రోజుల్లో శరీర ఉష్ణోగ్రతను కొలవడానికి కొత్తరకం అదేనండీ డిజిటల్ థర్మామీటర్ కూడా ఉపయోగిస్తున్నారు. వాటిలో పాదరస గొట్టం ఉండదు. ఇవి సులభంగా పగలవు. వీటి వాడటం కూడా సులభమే. మీ శరీర ఉష్ణోగ్రత తెర మీద అంకెల రూపంలో కనబడుతుంది.

ప్రస్తుతం అనేక రూపాలలో నన్ను తయారుచేసారు. వాటిలో రకాలను ఇప్పుడు చూడండి.



పాదరస థర్మామీటర్



డిజిటల్ థర్మామీటర్



FORE HEAD థర్మామీటర్



EAR థర్మామీటర్



IR థర్మామీటర్



POCKET థర్మామీటర్

ఇక సెలవ్ .......




మీ **జ్వరమాని**

# పజిల్ – 3 సమాధానాలు

అక్టోబర్ నెలలో విడుదలైన "మాబడి" సంచికలోని పజిల్ కు రెండు రాష్ట్రాలలోని విద్యార్థుల నుండి విశేషస్పందన వచ్చింది. అక్టోబర్ 27వ తేదీ నాటికి అందిన వాటిలో మా "కీ" ప్రకారం సరియైన సమాధానాలు పంపిన వారు:

K.సింధు, X,ZPHS సోమన్గుర్తి, వికారాబాద్ జిల్లా(డ్రా లో గెలుపొందిన వారు)
V.మాధవి X, సికింద్రాబాద్; P.రవి IX, విశాఖపట్నం; Y.భావాని X,నెల్లూరు; S.సింధు X, కరీంనగర్; SK సమీరా X, రాజేశ్వరపురం; P.రమ X, కావలి; N. రాము X, APN పురం; T.తన్మయి IX,VR పురం; R.లయ X, మెదక్;



గమనిక: బహుమతి అందిన వెంటనే మీ ప్రధానోపాధ్యాయునిచే అందించి,ఫోటోను మాకు పంపగలరు. వచ్చే సంచికలో ప్రచురిస్తాం.



# నేను చేసిన ప్రయోగం



ఈ శీర్షికలో మా బడి విద్యార్థి ఆ నెలలో తాను చేసిన ప్రయోగాన్ని వివరించడం జరుగుతుంది. ఇది ప్రతి విద్యార్థికి ప్రేరణగా ఉంటుందని మా అభిప్రాయం. చాలా మంది విద్యార్థులు ప్రయోగాలను చేస్తున్నప్పటికీ, బడికి క్రమం తప్పకుండా రావడంలో గానీ, క్రమశిక్షణలో గానీ, చదవడంలో గానీ ముందున్న వారికి ముందుగా అవకాశం ఇవ్వడం జరుగుతుంది.

## ఈ నెల ప్రయోగం చేసినవారు: సంధ్య,రేణుక, సమీరా,సాయిసుప్రజ, 8వ తరగతి

హలో ఫ్రెండ్స్! మేము ఈ రోజు మీకు చాలా సులభంగా, తక్కువ ఖర్చుతో పరావర్తన సూత్రాలను ఎలా నిరూపించవచ్చో మీకు చెప్తుతాము, మీరూ ట్రై చేయండి. చేస్తారు కదూ..........




**లక్ష్యం:** పతనకోణం, పరావర్తన కోణం సమానమని చూపుట.


**తీసుకున్నవి:** WHITE PAPER, కోణమానిని, స్కేలు, పెన్సిల్,గుండు పిన్నులు, అద్దం.



**చేసిన విధానం:**

1. ముందుగా తెల్ల కాగితం తీసుకొని, దానిపై AB అనే సరళ రేఖను గీసాము.
2. AB పై ఏదైనా ఒక బిందువు ‘O’ వద్ద OX లంబాన్ని గీసాము
3. లంబంతో XOC కోణం $40^{O}$ వుండే విధంగా OC పతన కిరణాన్ని గీసాము. OCపైన రెండు గుండు పిన్నులను(ఇక్కడ బ్లూ కలర్ వి) మాకు నచ్చిన చోట గుచ్చాము. ఇప్పుడు AB పైన అద్దాన్ని (సమతల దర్పణం) పక్కన చూపిన విధంగా వుంచి, లంబానికి మరో వైపు నుండి మొదటి రెండు గుండు సూదుల ప్రతిబింబాలను చూస్తూ, వాటి రేఖామార్గంలోనే వుండే విధంగా మరో రెండు గుండు సూదులను(ఇక్కడ ఎల్లో కలర్ వి) గుచ్చాము. ఇప్పుడు నాలుగు గుండు సూదులు ఒకే రేఖపై వున్నాయి. గుండు సూదులను తీసి, ‘O’ నుండి సూదులు చేసిన రంధ్రాలను కలుపుతూ OD పరావర్తన కిరణాన్ని గీసి, XOD కోణాన్ని కొలిసాము. అది కూడా $40^{O}$ వుంది.




**పరిశీలనలు:** పతనకోణం, పరావర్తన కోణం సమానమని తెలిసింది.

### ఈ చిన్ని ప్రయోగాన్ని చేస్తారు కదూ!

### వచ్చే నెలలో మరో ప్రయోగంతో మళ్ళీ కలుద్దాం....... ఇక సెలవ్

# సులభంగా గణితం నేర్చుకుందాం!




వి.వేణుగోపాల్ రాజు,SA
ZPHS
RAJESWARAPURAM


మన పారశాలల్లో చాలా మంది విద్యార్థులకు గణితంలో చతుర్విధ ప్రక్రియలు సరిగా రావడం లేదు. వాటి కోసం రకాల కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోతుంది. గణితం వచ్చిన వాడికి అన్ని సబ్జెక్టులు సులభంగా వస్తాయని ఎన్నో పరిశోధనలలో తేలింది. చిన్న చిన్న టెక్నిక్స్ తో పెద్ద పెద్ద లెక్కలను సులువుగా ఎలా చేయవచ్చో ఈ శీర్షిక ద్వారా పిల్లలకు చేరితే మనం కొంత వరకు విజయం సాధించిన వారమౌతాం.

కాబట్టి ఈ శీర్షికలో ప్రతి నెలా గణిత చతుర్విధ ప్రక్రియలలో ఏదో ఒక దానికి చిట్కాలను వివరించడం జరుగుతుంది.

## 11చే భాగించడం ఇంత సులభమా!

24586÷11 విలువ ఎంత అనగానే "అబ్బో అంత పెద్ద లెక్క వెంటనే ఎలా చెబుతారు" అని అంటారు కదా! కానీ చాలా సులభంగా చెప్పవచ్చు . అదెలా అంటారా....

| ఉదాహరణ 1 | ఉదాహరణ 2 |
|---|---|
| 7÷11= ? | 356÷11=? |

ఉదాహరణ 1 మరియు 2 లకు వేర్వేరు పద్ధతులు ఉన్నాయి. అందుకని ఈ నెలలో ఉదాహరణ 1 లాంటి వాటిని గురించి నేర్చుకుందాం. వచ్చే నెలలో రెండంకెల సంఖ్య, మూడంకెల సంఖ్య మొదలైన వాటిని ఎలా సులభంగా భాగించవచ్చో చూద్దాం.

$\frac{2}{11}$ లేదా 2÷11, $\frac{3}{11}$ లేదా 3÷11, $\frac{4}{11}$ లేదా 4÷11 మొదలైనవి చేయాలంటే చాలామంది ఇబ్బందిగా ఫీల్ అవుతారు. కానీ వీటిని చాలా సులభంగా చేయవచ్చు. ఎలాగో చూద్దామా.....

ఉదాహరణ 1 ని చూద్దాం

$\frac{7}{11}$ లేదా 7÷11 యొక్క జవాబు కావాలంటే లవాన్ని 9 చే గుణించాలి. అనగా 7x9=63.


తర్వాత 63 కు ముందు పాయింట్ (డెసిమల్) పెట్టాలి అనగా 0.63

చివరగా 63 పైన బార్ పెడితే మనకు జవాబు వచ్చినట్లే. అంటే $0.\overline{63}$

ఇలాగే $\frac{2}{11} = 0.\overline{18}$ మిగిలినవి మీరూ ప్రయత్నించండి.

ఈజీగా ఉందా! వచ్చేనెల మరో చిట్కాతో మళ్ళీ కలుద్దాం. ఇక సెలవ్. మీ వేణుగోపాల్ రాజు








# అద్భుత యంత్రం



డి.జయమ్మ, SA
ZPHS RAJESWARAPURAM



**మన శరీరం మాంసపు ముద్దతో తయారైన ఒక అద్భుత యంత్రం. ఈ యంత్రంలో అనేక వ్యవస్థలున్నాయి.**


**అవి, జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ, కండర వ్యవస్థ, అస్థి పంజరవ్యవస్థ, నాడీ వ్యవస్థ, శోష రస వ్యవస్థ, అంతస్రావి వ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థ, విసర్జన వ్యవస్థ, వ్యాధినిరోధక వ్యవస్థ. గత నెలలో చెప్పినట్లు ఒక్కొక్క అవయవ వ్యవస్థ గూర్చి ఒక్కొక్క నెల వివరంగా తెలుసుకొందాం.**

**ఈ నెలలో మనం మన జీర్ణవ్యవస్థ గురించి తెలుసుకుందాం.**

**గత సంచిక తరువాయి..........**

ఆంత్రమూలంలో చేరిన ఆహారం ఆమ్ల స్థితిలో ఉంటుంది. దీన్ని 'కైమ్'గా పిలుస్తారు. చిన్నపేగు మొదటి భాగం ఆంత్రమూలం. రెండో భాగం జెజనమ్. మూడో భాగం శేషాంత్రికం. పేగులో జీర్ణక్రియ ఆంత్రరస గ్రంథుల వల్ల జరుగుతుంది.


ఆంత్రమూలంలో రెండు గ్రంథుల రసాలు కలుస్తాయి. అవి 1) కాలేయం 2) క్లోమం



**కాలేయం:** ఇది నాలుగు తమ్మెలు కలిగిన గ్రంథి. ఇది పైత్యరసం ఉత్పత్తి చేస్తుంది. పైత్య రసం పిత్తాశయంలో నిల్వ ఉంటుంది. ఇది పసుపు, బంగారు, బూడిద రంగుల మిశ్రమం. ఇందులో ఎంజైమ్‌లు ఉండవు. సోడియం కొలేట్, సోడియం డి ఆక్సీకొలేట్ అనే పైత్యరస లవణాలు, బైల్‌రూబిన్, బైలివర్డిన్ అనే వర్ణకాలు ఉంటాయి. హెమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు వర్ణకాలు ఏర్పడతాయి. పైత్యరసం క్షారయుతం (pH విలువ = 7.6) పైత్యరస లవణాలు కొవ్వుల ఎమల్సీకరణలో ఉపయోగపడతాయి.

కాలేయం అమ్మోనియాను యూరియాగా మారుస్తుంది (ఆర్నిథిన్ వలయం). కొవ్వుల్లో కలిగే విటమిన్లను నిల్వ చేస్తుంది. విటమిన్-డీ ను క్రియాత్మకంగా చేస్తుంది. పిండ దశలో ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది (హీమోపాయిటిక్ అంగం). ప్రౌఢ దశలో ఎర్ర రక్తకణాలను విచ్ఛిన్నం చేస్తుంది (ఎరిత్రో క్లాస్టిక్ అంగం). కాలేయం విషపూరిత పదార్థాలను హాని చేయని పదార్థాలుగా మారుస్తుంది.

**క్లోమం:** ఇది పసుపు, బూడిద రంగులో ఉండే గ్రంథి. క్లోమం వినాళ గ్రంథిగా పనిచేస్తుంది. క్లోమ రసం క్షారయుతం (pH = 8.0)గా ఉంటుంది.



క్లోమరసంలో ఉండే ముఖ్యమైన ఎంజైమ్‌లు ట్రిప్సిన్, కీమోట్రిప్సిన్ ఎమైలేజ్, లైపేజ్. క్లోమరసంలో ఎక్కువ మొత్తంలో బైకార్బోనేట్‌లు ఉంటాయి. దీనివల్ల కైమ్‌లో ఉన్న ఆమ్లగుణం తటస్థీకరించబడుతుంది. క్లోమరసంలోని ఎంజైమ్‌లు ట్రిప్సినోజన్, కీమోట్రిప్సినోజన్‌లను ఆంత్ర రసంలో వున్న ఎంటరోకినేజ్ చైతన్య రూపంలోనికి మారుస్తుంది. క్లోమ రసంలోని పెప్సిన్‌ల చర్య వల్ల జల విశ్లేషణం చెందిన ప్రొటీన్‌లు కీమోట్రిప్సిన్ వల్ల పాలిపెప్టయిడ్‌లుగా మారతాయి.

క్లోమరసంలోని ఎమైలేజ్ పిండి పదార్థాల మీద చర్య జరిపి వాటిని చివరకు మాల్టోజ్, చక్కెరలుగా మారుస్తుంది. లైపేజ్ చిలికిన కొవ్వులను గ్లిజరాల్, ఫాటీ ఆమ్లాలుగా మారుస్తుంది.

క్లోమంలో రెండో భాగంలో ఐలెట్స్ ఆఫ్ లాంగర్‌హాన్ పుటికలు ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌ను స్రవించి డయాబెటిస్‌ను నియంత్రిస్తాయి. ఈ దశలో క్లోమం వినాళ గ్రంథి. ఆంత్రరస గ్రంథుల స్రావాన్ని సక్కస్ ఎంటిరికస్ అంటారు. ఇందులో ఎంటరోకినేజ్, పెప్టిడైజ్, లైపేజ్, సుక్రేజ్, న్యూక్లియోటైడేజ్, న్యూక్లియోసైడేజ్ ఎంజైమ్‌లుంటాయి.

పెప్టిడేస్‌లు పెప్టైడులను అమైనో ఆమ్లాలుగా మారుస్తాయి. ఆంత్రరస లైపేజ్‌లు కొవ్వులను పూర్తిగా జీర్ణం చేస్తాయి. సుక్రేజ్, మాల్టేజ్, లాక్టేజ్‌లు వరుసగా సుక్రోజ్, మాల్టోజ్, లాక్టోజ్‌లను చక్కెరలుగా మారుస్తాయి. న్యూక్లియోటైడేజ్, న్యూక్లియోసైడేజ్‌లు న్యూక్లిక్ ఆమ్లాల జీర్ణక్రియ పూర్తి చేస్తాయి. జీర్ణక్రియలోని అంత్య ఉత్పన్నాలను చిన్నపేగు కుడ్యంలోని ఆంత్ర చూషకాలు శోష ణం చేసుకుంటాయి.

పెద్దపేగు వ్యాసం చిన్నపేగు కంటే ఎక్కువ. నీరు, ఖనిజ లవణాలను పెద్దపేగు గోడలు పీల్చుకుంటాయి. పెరిస్టాలిటిక్ కదలికల వల్ల మలం పురీష నాళంలోనికి పోతుంది. పాయువుని రక్షిస్తూ ఉండే సంవరణి కండరాలు వ్యాకోచించినప్పుడు మలం పాయువు ద్వారా బయటపడుతుంది. ఇలా జీర్ణ క్రియ పూర్తవుతుంది.

**ఇక సెలవ్** **మీ జయమ్మ**

# గణిత శాస్త్రవేత్తలు – సేవలు




MD.SUJATH ALI, SA
ZPHS RAJESWARAPURAM

## హాయ్ పిల్లలూ !

ఈరోజు మనం మన లెక్కల పుస్తకాలలో తరచుగా వచ్చే గణిత శాస్త్రవేత్త ల గురించి మరియు వారు ప్రపంచానికి అందించిన గణిత సేవల గురించి తెలుసుకుందామా !!!

## ప్రముఖ గణిత శాస్త్రవేత్తలు - వారి గణిత సేవలు (PART-3)




**జాన్ వెన్ (1834-1923) :** జాన్ వెన్ 1834 ఆగస్టు 4 న England లోని యార్క్‌షైర్‌లో జన్మించాడు. మనం పదవ తరగతి సమితులు పాఠంలో వెన్ చిత్రాల గురించి నేర్చుకుని ఉన్నాం, ఇవి కనుగొన్నది జాన్ వెన్ కావున ఇతని పేరు మీదనే మనం "వెన్ చిత్రాలు" (Venn Diagram) అని పిలుస్తున్నాము. వీటిని సెట్ థియరీ, సంభావ్యత, తర్కం, గణాంకాలు మరియు కంప్యూటర్ సైన్స్ రంగాలలో నేడు మనం ఉపయోగిస్తున్నాం. 1866 లో "వెన్ ది లాజిక్ ఆఫ్ ఛాన్స్" ను ప్రచురించాడు, ఇది సంభావ్యత యొక్క ఫ్రీక్వెన్సీ సిద్ధాంతాన్ని సమర్థించింది. 1881 లో సింబాలిక్ లాజిక్ రచనలో జార్జ్ బూల్ యొక్క సిద్ధాంతాలను వెన్ మరింత అభివృద్ధి చేశాడు, దాని నుండి అతను వెన్ చిత్రాలను రూపొందించినాడు

**భాస్కర II (1114–1185) :** భాస్కరను భాస్కరాచార్య అని కూడా పిలుస్తారు, భారతీయ గణిత మరియు ఖగోళ శాస్త్రవేత్త. ఇతను కర్ణాటకలోని బీజాపూర్‌లో జన్మించాడు. ఇతని రచనలు 12వ శతాబ్దంలో గణిత మరియు ఖగోళ జ్ఞానానికి గణనీయమైన సహకారాన్ని అందించాయి. అతని ప్రధాన రచన "సిద్ధాంత శిరోమణి". నాలుగు స్వతంత్ర రచనలు అనగా అంకగణితం, బీజగణితం, గ్రహాల గణితం మరియు గోళాల గణితం రాశాడు. అతను కరొకా కౌతహాలా అనే మరో గ్రంథాన్ని కూడా రాశాడు.



చతురస్రాకార, సరళ,క్యూబిక్ మరియు క్వార్టిక్ అనిశ్చిత సమీకరణాల పరిష్కారాలు కనుగొన్నాడు. చతురస్రాకార సమీకరణాలను పరిష్కరించాడు. సిద్ధాంత శిరోమణిలో, భాస్కర అనేక ఇతర త్రికోణమితి ఫలితాలతో పాటు గోళాకార త్రికోణమితిని అభివృద్ధి చేశాడు. అవకలన కాలిక్యులస్ యొక్క సూత్రాల ఆవిష్కరణ మరియు ఖగోళ సమస్యలు మరియు గణనలకు దాని అనువర్తనంలో అతను ప్రత్యేకంగా ప్రసిద్ధి చెందాడు.

20 నవంబర్ 1981న, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన ఉపగ్రహానికి ఇతని పేరుతో భాస్కర II ఉపగ్రహాన్ని ప్రయోగించింది.




**హెరాన్ (హీరో) (క్రీస్తుపూర్వం 150) :** హెరాన్ ని హీరో అని కూడా పిలుస్తారు. ఇతను గ్రీకు గణిత శాస్త్రజ్ఞుడు. విద్యార్థిగా, హీరో అలెగ్జాండ్రియా విశ్వవిద్యాలయంలోని లైబ్రరీలో ఎక్కువ సమయం గడిపేవాడు. అలెగ్జాండ్రియాకు చెందిన ప్టెసిబియస్ రచనల ద్వారా హీరో బలంగా ప్రభావితమయ్యాడు. పెద్దయ్యాక ఇతను అలెగ్జాండ్రియా విశ్వవిద్యాలయంలో గణితం, మెకానిక్స్ మరియు భౌతిక శాస్త్రాలను బోధించాడు. ఇతను చాలా పుస్తకాలు వ్రాసాడు మరియు ఇతను వాటిని తన విద్యార్థులకు పాఠాలుగా, మరియు సాంకేతిక నిపుణుల కోసం మాన్యువల్లుగా ఉపయోగించాడు.

ఇతను నిష్ణాతుడైన ఆవిష్కర్త మరియు మెకానికల్ ఇంజనీర్. ఇతని ఆవిష్కరణలలో రియాక్షన్ స్టీమ్ టర్బైన్, వెండింగ్ మెషిన్ మరియు గాలితో నడిచే పరికరం ఉన్నాయి.

హెరాన్ యొక్క గణిత ఆవిష్కరణల్లో ముఖ్యంగా హెరాన్ యొక్క ఫార్ములా. మూడు వైపులా మీకు భుజాల దూరం తెలిసినప్పుడు ఇది ఆ త్రిభుజం యొక్క వైశాల్యాన్ని ఇస్తుంది అని తెలిపాడు. హెరాన్ యొక్క ఫార్ములా చూడండి.

త్రిభుజ వైశాల్యం $\Delta = \sqrt{s(s-a)(s-b)(s-c)}$; ఇందులో $s=a+b+c/2$; [a=BC భుజం పొడవు b=AC భుజం పొడవు ; c=AB భుజం పొడవు]



**థేల్స్ (క్రీ.పూ 620-625) :** గ్రీకు గణిత శాస్త్రవేత్త మరియు తత్వవేత్త. ఇతను ఆసియా ప్రాంతంలోని మిలేటస్‌కు చెందినవాడు కాబట్టి అతన్ని థేల్స్ ఆఫ్ మిలేటస్ అని పిలుస్తారు. థేల్స్ సైన్స్ ప్రపంచంలోనే కాదు, తత్వశాస్త్రంలో కూడా ఒక శకాన్ని ఆవిష్కరించారు, అందుకే ఇతన్ని "సైన్స్ పితామహుడు" అని పిలుస్తారు.

సాంప్రదాయిక ఆలోచనలకు బదులుగా, ఇతను పరికల్పనను రూపొందించడం ద్వారా శాస్త్రీయ పద్ధతిని అభివృద్ధి చేశాడు.

గణితానికి సంబంధించి, ఇతను జ్యామితి ద్వారా సమస్యల పరిష్కారాన్ని కనుగొన్నాడు. ఉదాహరణకు ఎత్తు లేదా దూరాన్ని ఇతను జ్యామితి ద్వారా లెక్కించాడు. ఇతను తార్కిక మరియు శాస్త్రీయ పద్ధతిని ఉపయోగించాడు కావున ఇతన్ని మొదటి నిజమైన గణిత శాస్త్రవేత్తగా పరిగణిస్తారు. "థేల్స్ సిద్ధాంతం" కనుగొనడం ఇతని మరొక గొప్ప ఘనత.

జ్యామితికి సంబంధించి పిరమిడ్ల ఎత్తు లేదా పొడవును కనుగొనడంలో సరైన మరియు సారూప్య త్రిభుజాల పరిజ్ఞానాన్ని ఉపయోగించాడు. వృత్తం గురించి దాని వ్యాసం ద్వారా సగం కత్తిరించినట్లయితే మరియు మూల కోణాలు మరియు త్రిభుజం యొక్క నిలువు కోణాలు సమానంగా ఉంటాయని ఇతను కనుగొన్నాడు.

**మీ అలీ**



# మీకు తెలుసా?



## అజినోమోటో.....మనం రోజూ తింటున్న విష పదార్థం ఇది.. మీకు తెలుసా..?

అవును, మీరు విన్నది నిజమే. మీరు రోజూ ఈ విష పదార్థాన్ని తింటున్నారు.. కానీ అది విష పదార్థమని మీలో ఎంత మందికి తెలుసు?
అదే **అజినోమోటో** (**మోనో సోడియం గ్లూటమేట్ (ఎంఎస్‌జీ)**). దీన్నే **సోడియం గ్లూటమేట్** అని, **టేస్టింగ్ సాల్ట్** అని కూడా పిలుస్తారు. దీన్ని ప్రధానంగా హోటళ్ళలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, బేకరీలలో మీరు తినే రకరకాల ఆహార పదార్థాల్లో తప్పనిసరిగా వేస్తున్నారు. ఎందుకేస్తున్నారో తెలుసా? దీని వల్ల ఆ పదార్థాలకు చక్కని రుచి వస్తుదట. కానీ ఎంఎస్‌జీ వేసిన ఆహారాలను తినడం వల్ల మనకు ఎలాంటి హాని కలుగుతుందో ఎవరికీ తెలియడం లేదు.

దీనిని నిజానికి చాలా తక్కువ పరిమాణాల్లో వంటల్లో వేస్తారు. కానీ తరచూ బయటి ఆహారాన్ని ఎక్కువగా తినేవారిలో ఇది శరీరంలోకి చేరుతుంది. ఎక్కువ మొత్తంలో చేరితే పలు అనారోగ్య సమస్యలు వస్తాయి.
అవేమిటో ఇప్పుడు చూద్దాం.

1. ఇది ఉన్న ఆహారాలను ఎక్కువగా తినడం వల్ల అది శరీరంలోకి చేరి ఆహారానికి వ్యసనపరులుగా మారుస్తుంది. అంటే.. ఆకలిగా ఉన్నప్పుడు మనం ఇది అది అని చూడకుండా ఏది దొరికితే అది తింటాం కదా. అది అలవాటుగా మారేటట్లు చేస్తుంది. అది ఇది అని తేడా లేకుండా కంటికి ఇంపుగా ఏది కనిపిస్తే దాన్ని తినాలన్న కోరిక కలుగుతుంది. దాంతో అతిగా తిని ఊబకాయానికి గురవుతాం.
2. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 2 లక్షల టన్నుల సోడియం గ్లూటమేట్‌ను ప్రపంచ దేశాలు వాడుతున్నాయి. ఈ క్రమంలో అతిగా దీన్ని సేవించడం వల్ల మైగ్రేన్, బద్ధకంగా ఉండడం, హార్మోన్ల అసమతుల్యత, వికారం, నీరసం, ఛాతి నొప్పి తదితర సమస్యలు వస్తున్నాయి.
3. దీనిని అతిగా సేవిస్తే మన నాలుకపై ఉండే రుచి మొగ్గలు మరింత ప్రభావితం అవుతాయి. దీంతో ఆహారాన్ని అతిగా తిని బరువు పెరుగుతాం.
4. ఇది ఉన్న ఆహారాలను ఎక్కువగా తీసుకుంటే హైబీపీ, డయాబెటిస్, కండరాలు ముడుచుకుపోవడం, కాళ్లు, చేతుల్లో సూదులు గుచ్చినట్లు అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.
5. సాధారణంగా దీనిని ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో ఎక్కువగా వేస్తుంటారు. అలాగే సాస్‌లు, చిప్స్, ప్రిపేర్డ్ సూప్స్, హాట్ డాగ్స్, బీర్లు, క్యాన్డ్ ఫుడ్స్ తదితర ఆహారాల్లోనూ వేస్తారు. కనుక ఇలాంటి తినేటప్పుడు వాటి లేబుల్‌పై ఇది ఎంత ఉందో చూసుకొని తినాలి. అసలు ఇది ఉన్న ఆహారాలను తినకపోవడమే మంచిది.

మన జాతీయ భాష అయిన హిందీ ని మనం తప్పనిసరిగా నేర్చుకోవాలి. అప్పుడే మనం ఈ దేశంలో ఏ మూలకు వెళ్ళినా బ్రతకగలం. కనీసం రోజుకు రెండు మూడు పదాలైనా నేర్చుకోవాలి. అందులో భాగంగా జోక్స్ తో ప్రారంభిద్దామని అనుకున్నాను. వీటిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చెయ్యండి.



वाणी कुमारी, यस.ए.
जि.प.उ.पा.राजेश्वरापुरम

## हिन्दी चुटकुले

1. टीचर- अस्पताल का मतलब क्या होता है?
   स्टूडेंट- सर, पृथ्वी से स्वर्ग जाते समय बीच में जो टोलनाका पड़ता है, उसे अस्पताल कहते हैं।
2. टीचर: "छोटी-छोटी चीजें भी बहुत दुख देती हैं|" इसका उदाहरण बतावो....
   स्टूडेंट : आप पर्वत पर बैठ सकते हैं... लेकिन खड़ी सुई पर नहीं...



# తెలుసుకుందామా!



వీరాంజనేయులు, SA
ZPHS RAJESWARAPURAM

**ఈ శీర్షికలో మనం ప్రతి నెలా సాంఘిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను తెలుసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగా "ఐక్యరాజ్యసమితి" గురించి తెలుసుకుంటున్నాం. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి యొక్క అంగాలు, అవి చేసే కార్యక్రమాలను గురించి మనం ప్రతి ఒక్కరం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. గత నెలలో భద్రతామండలి గురించి తెలుసుకున్నాం కదా! మరి ఈ నెలలో ........ ఇక చదవండి.**

**గత సంచిక తరువాయి......**



**సాధారణ సభ:** ఐక్యరాజ్యసమితి యొక్క ఆరు ప్రధాన అంగాలలో ఒకటి. దీనిని సర్వప్రతినిధుల సభ లేదా ప్రపంచ పార్లమెంట్ అని కూడా అంటారు. ఐక్యరాజ్యసమితి యొక్క చార్టర్ పరిధిలో ఉన్న అభివృద్ధి, శాంతి మరియు భద్రత, అంతర్జాతీయ చట్టం వంటి అనేక అంతర్జాతీయ సమస్యలపై చర్చించడానికి మరియు కలిసి పనిచేయడానికి సంస్థ యొక్క మొత్తం 193 సభ్య దేశాలు సాధారణ సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఐరాసలో సభ్యదేశాలన్నీ దీనిలో సభ్యులుగా వ్యవహరిస్తాయి. దీనిలోని ప్రతి సభ్య దేశానికి ఒక ఓటు ఉంటుంది. ప్రతి సభ్యదేశం ఐదుగురికి మించకుండా ప్రతినిధులను పంపవచ్చు. ఈ సాధారణ సభ యొక్క మొట్టమొదటి సమావేశం 1946 జనవరి 10న లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ హాల్‌లో జరిగింది. ఈ సభ సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా న్యూయార్క్ లోని ప్రధాన కార్యాలయంలో సమావేశం అవుతుంది. కొన్నిసార్లు భద్రతామండలి లేదా మెజార్టీ సభ్యుల కోరికపై ప్రత్యేక సమావేశాలు జరపవచ్చు. ప్రతి సంవత్సరం ఈ సమావేశాలు సెప్టెంబర్‌లోని మూడో మంగళవారం ప్రారంభమై డిసెంబర్ వరకు జరుగుతాయి. ప్రతి సమావేశానికి సాధారణ సభ(జనరల్ అసెంబ్లీ) హాల్‌లో సిట్టింగ్ ఏర్పాట్లు మారుతాయి. 74 వ సెషన్ (2019-2020) సమయంలో, ఘనా దేశం ప్రధాన కమిటీలతో సహా హాల్‌లో మొదటి సీటును ఆక్రమించింది(ఇతర దేశాలకి ఆంగ్ల అక్షర క్రమంలో సిట్టింగ్ ఏర్పాట్లు ఉంటాయి). సమావేశం ప్రారంభానికి ముందు అధ్యక్షుడిని 17 మంది ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. 1953లో తొలి మహిళ మరియు ఆసియా నుంచి తొలి మహిళ అయిన జవహర్ లాల్ నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్ సాధారణ సభకు అధ్యక్షత వహించారు. ఈ సభ మహాత్మగాంధీ జయంతికి గుర్తుగా అక్టోబర్ 2ను అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా ప్రకటించింది.

**ప్రస్తుత అధ్యక్షుడు**




నైజీరియాకు చెందిన టిజ్జని ముహమ్మద్-బండే, 2019 సెప్టెంబర్‌లో ప్రారంభమైన 74 వ సెషన్‌కు ఐక్యరాజ్యసమితి సాధారణసభ సమావేశానికి ప్రస్తుత అధ్యక్షుడిగా ఎన్నికైనారు. సంవత్సరం పాటు ఈయన అధ్యక్షత లోనే సమావేశాలు జరుగుతాయి.

ప్రతి సంవత్సరం ఈ అధ్యక్ష పదవి ఐదు భౌగోళిక సమూహాలైన ఆఫ్రికా, ఆసియా, తూర్పు ఐరోపా, లాటిన్ అమెరికా మరియు కరేబియన్, మరియు దక్షిణ ఐరోపా ల మధ్య మారుతూ వుంటుంది.

**వచ్చే నెల మరో దాని గురించి...**

**ఇక సెలవ్.....**

మీ **వీరాంజనేయులు**







K.శ్రీనివాస్, PGHM
ZPHS వెంకటేశ్వర నగర్
చింతపల్లి (మం)
నల్లగొండ జిల్లా.

# బొమ్మలు వేయడం ఎలా?

హాయ్ పిల్లలూ! ముందుగా మీకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు. మీకు బొమ్మలు గీయడం అంటే చాలా ఇష్టమే కదా!


మనకు పొద్దున లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకోబోయే ముందు వరకు ఎన్నో తెలిసీ తెలియని విషయాలు ఖర్చులేకుండా నేర్పే దేవుడి బడే ఈ ప్రకృతి. చెట్లు, కాయలు, పూలు, పళ్ళు, పక్షులు, జంతువులు, మనుషులు, ఆకాశం, నీడలు, నీళ్లు, రంగులు ఇలా ఎన్నో మధురమైన మనోహరమైన దృశ్యాల్ని మనం మరిచిపోలేం. ఇటువంటి మర్చిపోలేని మధుర స్మృతుల్ని అందంగా బంధించేదే ఈ చిత్రలేఖనం. ప్రపంచంలో భాష, కుల, మత బేధాలు లేకుండా ఏ వయసు వారినైనా ఆకట్టుకునే సాదనం చిత్రలేఖనం. లిపి లేని రోజుల్లో కూడా లిపిగా చరిత్రను చెప్పిన విశిష్టమైన ప్రక్రియ ఈ చిత్రలేఖనం. ప్రతి మనిషి తన జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక బొమ్మ తప్పని సరిగా వేస్తాడు. గొప్పవారు కావాలనుకునే వారికి ఎవరికైనా ఏ ప్రక్రియకైనా చిన్నప్పటి నుండి సాధన చేయడం అత్యవసరం. నేడు మీరు వేసే చిన్న చిన్న బొమ్మలు రేపటి పెద్దపెద్ద కళాఖండాలు కావచ్చు. ఆలస్యం దేనికి కానివ్వండి. నాకు బొమ్మలు వేయడం రాదు అని దిగులు పడాల్సినవసరం లేదు. ముందుగా పెన్సిల్ తో మీరు మీ పేరును చక్కగా రాసుకోగలితే చాలు. మీరు బొమ్మలు వేసేయగలరు. ఎలా అంటే అక్షరాలు రాయడానికి ఉపయోగించే వంపులు తిప్పే గీతలే బొమ్మలు అవుతాయి. మనకు తెలిసిన గీతల్ని రకరకాల ఆకారాలకు అనుగుణంగా అటు ఇటుగా కలిపితే చాలు అవే మంచి మంచి బొమ్మలు అయిపోతాయి. అన్నట్టు ముఖ్యంగా ఓ విషయం గుర్తుకు తెచ్చుకోవాలి. నీలి ఆకాశంలో కదిలే తెల్లని మేఘాలలో, రోడ్డు ప్రక్కన గల చెట్ల నీడలలో, ఇంట్లో కొయ్య తగిలించే బట్టల నీడలో ఇలా ఎన్నో స్థలాలలో ఎన్నో రకాలుగా ఊహించని ఆకారాల్ని బొమ్మలుగా చూడగలిగే సహజ పరిజ్ఞానం ఉంటే బొమ్మలు వేయడానికి మనలో సగం జ్ఞానం ఉన్నట్లే. తప్పనిసరిగా కోరిక, తీరిక, ఓపిక వుంటే ఏ పనినైనా సాధించవచ్చు. వీటితోపాటు పెన్సిలు, రబ్బరు, రంగులు, కాగితాలు, బ్రష్ లు, నీళ్లు పెట్టుకున్నారు కదా..... మరి ఇంకెందుకాలస్యం ఈరోజ నుంచి అదేనండీ..... ఇప్పటి నుండే నేర్చుకుందాం.




మీరు ఇప్పుడు ప్రపంచభాష తెలుసుకోబోతున్నారు. నిజమే! ప్రపంచంలో ఒకరి భాష ఒకరికి అర్థం కాకపోయినా అర్థవంతంగా భావాన్ని చెప్పగలిగే భాషే ఈ చిత్రలేఖనం. మన చుట్టూ ఉన్న ప్రపంచంలోని ప్రతి వస్తువు ప్రక్కన ఉన్న ప్రధాన రూపాల నుండి ఉద్భవించినవే. భాషకు అక్షరాలే అవసరమైతే, బొమ్మలకు ఆకారాలే ఆధారం. "గుండ్రని ఆకారం" తో చక్రం పుట్టి మానవ చరిత్ర గమనాన్నే మార్చేసింది.

అంతే కాదు బొమ్మలు గీయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చదివిన, విన్న విషయాలు సులభంగా అర్థం అవుతాయి. ప్రతి నెలా ఒక బొమ్మను సులభంగా ఎలా గీయాలో నేర్చుకుందాం....

**ఈ నెల బొమ్మ**





## బాలల దినోత్సవం సందర్భంగా


# స్పెషల్ స్టోరీ

హాయ్ ఫ్రెండ్స్, నవంబర్ 14 అనగానే మీకు బోలెడు సందడి తెస్తుంది. ఈ రోజంటే పిల్లలకు పండగ లాంటిది. ఈ రోజుని 'బాలల దినోత్సవం' గా దేశవ్యాప్తంగా పండుగలా జరుపుకొంటారు. ఇంతకీ బాలల దినోత్సవం అంటే.....మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు. మరి ఆయన జన్మదినాన్ని 'చిల్డ్రన్స్ డే'గా నిర్వహించుకోవడానికి బలమైన కారణం ఉంది. అంతేకాదు.. ప్రపంచ దేశాలన్నీ నవంబర్ 20న బాలల దినోత్సవం జరుపుకొంటాయి. కానీ, భారత్‌లో మాత్రం ఆరు రోజులు ముందుగానే దీన్ని నిర్వహించుకుంటారు.



### బాలల దినోత్సవం వెనుక ఉన్న చరిత్ర, విశిష్టత మీ కోసం..

మన దేశానికి మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఎక్కువ కాలం ప్రధానిగా సేవలు అందించింది కూడా ఆయనే. బ్రిటిష్ పాలనలో చతికిలపడ్డ దేశాన్ని తనదైన దార్శనికత, ముందుచూపుతో పురోగతి దిశగా నడిపించారు. 1889 నవంబర్ 14న పుట్టిన ఆయనకు పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ.




నెహ్రు ఎక్కడికెళ్లినా.. పిల్లలను వెతికి మరీ ఆప్యాయంగా పలకరించేవారు. వారికి కానుకలను ఇచ్చి ఉత్సాహపరిచేవారు. పిల్లలంటే ఎంతో ఇష్టమైన నెహ్రుకు తన కుమార్తె ఇందిర అంటే ఎనలేని అభిమానం. స్వతహాగా రచయిత అయిన నెహ్రు తన కుమార్తెకు రాసిన ఉత్తరాల్లో బోలెడు మంచి సంగతులు చెప్పేవారు. పిల్లలు ఎలా ఉండాలి? ఎలాంటి విషయాలు నేర్చుకోవాలి? సమాజంలో మంచి, చెడులను ఎలా గ్రహించాలి? సమస్యలను ఎలా అధిగమించాలి తదితర అంశాలను కూలంకషంగా వివరించేవారు.

నెహ్రూ నింపిన ఉత్సాహం, ధైర్యంతోనే ఇందిర 'ఉక్కు మహిళ'గా రూపొందారు. తన కుమార్తెకు రాసిన ఉత్తరాలు నేటి తరానికి పాఠాలయ్యాయి. ఆయన చెప్పిన ఆ మంచి మాటలు మనం ఎప్పటికీ ఆచరించదగినవే.

పిల్లలకు కూడా పండిట్ నెహ్రూ అంటే వల్లమాలిన ప్రేమ. ఆయణ్ని ముద్దుగా 'చాచా నెహ్రూ', 'చాచాజీ' అని పిలుచుకుంటారు. 1964లో నెహ్రూ మరణించిన తర్వాత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటినుండి నుంచి నవంబర్ 14ను 'చిల్డ్రన్స్ డే'గా జరుపుకొంటున్నాం.

### స్వాతంత్ర్యానికి ముందు నవంబర్ 20న బాలల దినోత్సవం

స్వాతంత్ర్యానికి ముందు బాలల దినోత్సవాన్ని నవంబర్ 20న నిర్వహించుకునేవాళ్లం. ఈ రోజున పిల్లల దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలన్నీ తీర్మానించాయి. 1964 వరకు మనం కూడా ఇదే సంప్రదాయాన్ని కొనసాగించాం. కానీ, నెహ్రు మరణం తర్వాత నుంచి నవంబర్ 14న నిర్వహించుకుంటున్నాం.

ఈ రోజున పాఠశాలల్లో పండగ వాతావరణం ఉంటుంది. పిల్లలకు ఇష్టమైన చాక్లెట్లు, ఇతర కానుకలను పంచిపెడతారు. వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తారు.

### చాచా నెహ్రూ చెప్పిన మంచి మాటలు మీకోసం



- ముందుగా మనలోని భయాన్ని వదిలేయాలి. ధైర్యంగా ముందడుగు వేస్తే మద్దతుగా బోలెడు మంది వస్తారు.

- తెలుగు, హిందీ, ఇంగ్లీష్.. ఏ భాషైనా సరే.. అక్షరాల దగ్గరనుండే క్షుణ్ణంగా నేర్చుకోవాలి. ఏ విషయమైనా అంతే. ప్రతిదీ క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలి. అప్పుడే దానిపై మనకు పట్టు వస్తుంది. (దీనిని నెహ్రూగారు ఇందిరతో చెప్పారు. మన బడులలో పిల్లలను గమనిస్తే.. ఇప్పటికీ అక్షరాలు సరిగ్గా గుర్తు పట్టలేని వారు కొందరుంటున్నారు. వీరు దీనిని తప్పక అనుసరించాలి)
- మనం అప్పుడప్పుడు అబద్ధాలాడి, తర్వాత ఏమవుతుందోనని భయపడతాం. అలా ఎప్పుడూ చెయ్యొద్దు. మనం ఎప్పుడూ నిజాలే మాట్లాడాలి. మనం ఎలాంటి రహస్యాలను దాచకూడదు. మనం ఏ తప్పు చేయనప్పుడు మాత్రమే అలా ఉండగలం. ఏదైనా లోపల దాచుకోవడానికి ప్రయత్నిస్తున్నామంటే ఏదో తప్పు చేశామనో, ఎందుకో భయపడుతున్నామనో అర్థం.
- ప్రతి పనికి ముందు ఏది తప్పో, ఏది ఒప్పో ఏది చెయ్యవచ్చో, ఏది చెయ్యకూడదో అనేది మనమే నిర్ణయించుకోగలగాలి. (పరీక్షలు దగ్గరపడుతున్నా ఆటలతో కాలక్షేపం చేసే ఆలోచించాల్సిన మాటలు ఇవి)
- తెలియని విషయం గురించి ఎవరితోనయినా మాట్లాడాలంటే ముందుగా భయాన్ని వదిలి మాట్లాడాలి. కొన్ని సార్లు ఇతరులతో చర్చించడం వల్ల చాలా విషయాలు తెలుస్తాయి. ఇలా చేస్తేనే మన విజ్ఞానం పెరుగుతుంది.
- మనమంతా ఒక్కటే. ఇందులో నలుపు, తెలుపు అంటూ తేడా ఏం ఉండదు. జాతి, కుల, మతాలను బట్టి మనుషులకి విలువ ఇవ్వకూడదు.
- గొప్ప వాళ్ల జీవిత చరిత్రలు చదవాలి. దేశాల చరిత్రలు చదవాలి. సాధారణంగా మనం మన జీవనోపాధి, మన పిల్లల గురించే ఆలోచిస్తుంటాం. కానీ గొప్ప వాళ్ల గురించి చదివినప్పుడు, ఆలోచించినప్పుడే మనలోని గొప్ప వ్యక్తి బయటపడతాడు. అప్పుడే మనం అందరికీ ఆదర్శంగా ఉండగలుగుతాం. మనకంటూ ఓ చరిత్రను సృష్టించుకోగలుగుతాం.

ఇలా తన ఉత్తరాలలో అనేక అంశాలను చెప్తుతూ చిన్నారి ఇందిరలో నెహ్రూ అమితమైన ధైర్యాన్ని నింపారు. బోలెడు విజ్ఞాన విషయాల్ని ఉత్తరాల్లో పంచుకున్నారు. ఇందిర ధైర్యంగా ఎదగడానికి ఈ మాటలు ఎంతగానో తోడ్పడ్డాయి. పిల్లలూ మీరు కూడా వీటిని పాటిస్తే.. ఉన్నతంగా ఎదిగిపోవచ్చు.

పాటిస్తారు కదూ.... పాటిస్తారని ఆశిస్తూ .......

మీ ఆకు (ఆదిత్య కుమార్)

# ఈ నెలలో పుట్టిన నేను పెద్దయ్యాక....

హాయ్ ఫ్రెండ్స్! ఈ నెలలో పుట్టిన రోజ జరుపుకుంటున్న మా విద్యార్థులు వారి మనోభావాలను ఈ శీర్షిక లో తెలియజేస్తారు. ముందుగా వీరికి జన్మదిన శుభాకాంక్షలు. ఐతే ప్రతి నెలా చాలా మంది పుట్టిన రోజ వేడుకలు జరుపుకుంటారు. కాబట్టి వారిలో క్రమం తప్పకుండా బడికి వచ్చే వాళ్ళకు, చదువులో చురుకుగా వుండే వాళ్ళకు, ఆటలలో పాల్గొనే వాళ్ళకు ముందు ప్రాధాన్యత వుంటుంది.



హలో ఫ్రెండ్స్, నాకు జన్మ నిచ్చిన అమ్మ అంటే నాకు చాలా ఇష్టం. కాబట్టి నేను బాగా చదివి టీచర్ అయ్యి, మా అమ్మను బాగా చూసుకుంటాను.

మీ స్నేహితుడు: సతీష్,8వ తరగతి.

హలో ఫ్రెండ్స్, నాకు జన్మనిచ్చిన మా అమ్మకు నేను రుణపడి ఉంటాను. ఎందుకంటే మా నాన్న గారు లేని లోటును మా అమ్మ తీరుస్తుంది. అందుకే నేను బాగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మా అమ్మకు ఎటువంటి కష్టం రాకుండా బాగా చూసుకుంటాను.

మీ ఉదయ్ కిరణ్ , 10వ తరగతి



ఫ్రెండ్స్ అందరికీ నమస్కారం, నాకు జన్మనిచ్చిన మా అమ్మా నాన్నలకు ఎంతో రుణపడి ఉన్నాను. నేను పెద్దయ్యాక టీచర్ అవుతాను. వారి కష్టాలను తీర్చాలని నా కోరిక. సమాజానికి సేవ చేస్తాను.

మీ సమీరా, 8వ తరగతి



**“Creativity Is Intelligence Having Fun.” – Albert Einstein**



# ఇంగ్లీషులో మాట్లాడదాం రండి



G.SRINU, SA
ZPSS RAJESWARAPURAM


హాయ్ ఫ్రెండ్స్!

ఆంగ్ల మాధ్యమం లో చదివే పిల్లలు ఆంగ్లాన్ని స్కూల్ లోనే నేర్చుకొంటారు. మనం వారితో ఇంట్లో తెలుగు లోనే మాట్లాడుతున్నాం. పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడకపోవడానికి ఇది ఒక కారణం. వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం. ఈ నాలుగు ప్రక్రియల ద్వారా మాత్రమే ఒక భాష ను నేర్చుకోగలం. మన స్కూల్స్ లో దీన్ని తలకిందులు చేసి.... అంటే ముందుగా రాయడం తో ఇంగ్లీష్ భాష నేర్పుతారు . అందుకే పిల్లలు సరిగా ఇంగ్లీష్ నేర్చుకోరు. అదేంటి అంటే "మీరు ఇంట్లో కూడా ఇంగ్లీష్ లో మాట్లాడితేనే పిల్లలకు ఇంగ్లీష్ వస్తుంది" అంటారు. అలాంటి గురువులకు ఇలా చెప్పాలి, "తల్లి పిల్లలకు భాష నేర్పించినట్టే, అంటే పిల్లలతో చిన్న చిన్న మాటలతో మాట్లాడడం...... వారు దాన్ని తిరిగి చెప్పేలా చెయ్యడం......బాషా బోధన ఇలా జరగాలి అని."


ఇకపోతే మనం ఇపుడు పైన చెప్పినట్లుగా ముందుగా వినడం, మాట్లాడడం,చదవడం, రాయడం క్రమంలో వెళదాం. మరి మొదటిది వినడం అన్నారు గదా! వినడానికి ఆడియో ఇవ్వకుండా రాసిస్తే ఎలాగా అనుకోకండి. ఆడియో ఇక్కడ ఇవ్వలేం కదా! క్రింద ఇచ్చినవి మీ ప్రక్కన ఇంగ్లీష్ వచ్చిన వారిని చెప్పమనండి, మీరు వినండి, తిరిగి వారితో మాట్లాడండి, ఆ తర్వాత చదవండి, రాయండి. అంతే సింపుల్ గా ఇంగ్లీష్ లో మాట్లాడటం అలవాటు అవుతుంది. చేస్తారు కదూ.....................

(గత సంచిక తరువాయి) **బొమ్మలతో మొదలుపెట్టాను. బొమ్మలే మీకు చాలా నేర్పిఉంటాయి. ఆ సంభాషణ కొనసాగిద్దాం........**




## దీనిని మీరు ప్రయత్నించండి





దీనిని మీరు ప్రాక్టీస్ చేయండి......

వచ్చే నెలలో మళ్ళీ కలుద్దాం.... మీ **శ్రీను**

## అక్షరాలతో బొమ్మలు గీద్దాం...

ఈ శీర్షికలో ఆంగ్ల అక్షరాలతో బొమ్మలను ఎలా గీయవచ్చో నేర్చుకుందాం. రెండు రాష్ట్రాలలోని విద్యార్థులెవరైనా పంపవచ్చు. బావుంటే ప్రచురిస్తాం. త్వరగా పంపండి. ఈరోజు "B" తో బొమ్మ ఎలా గీయ వచ్చో చూద్దాం....





# కవితలు రాద్దాం రండి.......



**హాయ్ ఫ్రెండ్స్,**

పిల్లలకు భాషా మాధుర్యాన్ని తెలపాలని, వారిలో భాషా నైపుణ్యాన్ని పెంచాలని, భాష పట్ల అభిరుచి పెంచాలని ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాం. ఇందులో పిల్లలు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాసిన కవితలను ప్రచురించడం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. మొదటి సంచిక కాబట్టి ఉపాధ్యాయులవే ఎక్కువగా ఇవ్వడం జరిగింది.

## తులిప్ తోటలో సీతాకోక



పూల పైనుండి
రాలే మంచు బిందువుల్లా
నీ మాటలెంత చల్లగుంటయి.
నీలేమువ్వల
పాదాలతో నా ఎదను తాకినపుడు
మనసుకెంత హాయిగుంటది.
సీతాకోక చిలుకలా
మాటలు నేర్చిన చిలుకలా
ఇల్లంతా కలియదిరుగుతుంటే
ఇల్లంతా పూలవనమే గదా..
నీ నవ్వులోని
వెన్నెల సుధలు
సంతోష గానాల పొదలోని
కోయిలకు రాగాల పల్లకి పడుతుంది.
నేను
నీ  బ్యాగు స్కూలు దాకా మోస్తానా
అమ్మకు తెలియకుండా ఐస్ క్రీం
కొనిపెడతానా
పుస్తకాలకు అట్టలు చేస్తానా..
చాకొలెట్లు కారే పెదాలతో
నాకు తీయని మద్దులు పెడతావు.
నీ కోసం
మొకాళ్ళ ఊయల నవుతాను
స్వారీ గుర్రాన్నవుతాను
తొక్కుడుబిళ్ళ
చింతపిక్కలు ఆటనవుతాను
గోడ పైన పెన్సిలు గీతల కోతినవుతాను.
అంతెందుకు
చిట్టి తల్లీ..
క్షణ క్షణం
నీ సన్నిధిలో
నేను పదే పదే
బాలుడుగా మారిపోతాను
నీ నవ్వుల పొత్తిళ్ళలో నిదరోతాను.
(  చిట్టి తల్లి  మిల్కీ కోసం  )

మీ - గరికపాటి మణీందర్



## కనిపిస్తుందంటారా.....

నా ఈ నాయనాలతో మంచిని మాత్రమే
చూడాలని అనుకున్నా..
చిత్రంగా చెడు తప్ప మంచి కనిపించదేం?
మచ్చుకైనా కనిపించని మంచిని వెతుకుతుంటే.
వద్దన్నా కనిపిస్తూ  చెడు హేళనగా నవ్వుతోంది..
కడివెడు పాలలో ఒక్క విషపు చుక్క చాలదా
పాలన్నీ విషమవటానికి..
అందుకేనేమో కొండంత మంచీ..
చిటికెడు చెడుతో తుడిచిపెట్టుకుపోతోంది..
నిప్పులు చెరిగే సూరీడిని సైతం మబ్బు కమ్మితే
వెలుగు తరిగి పోతుందే..చీకటిలోకి నెట్టేస్తూ
అపుడు సూర్యకాంతిని కనగలవా? లేదే...అలాగే
మరుగున పడిన మంచిని కనలేము!
అన్యాయాలను అక్రమాలను, అరాచకాలను
చూసి చూసి మరి ఇక చూడలేనంటున్నాయి
అలిసి పోయిన లోచనములు
ఆర్భాటాల హంగుల కంటే
ఆనందాల పొదరిల్లును చూడాలంటున్నాయి
అసూయ ఈర్ష్యా ద్వేషాలను చూడలేక
సతమత మౌతూ కన్నీళ్ళపర్యంతమై
మమతానురాగాలు, ఆప్యాయతలను
మాత్రమే చవి చూడాలని కలలు కంటున్నాయి..
అందుకే. కుళ్ళు నిండిన సమాజాన్ని
చూడలేక ఒక కన్ను మూసుకొని..
ఓ మూలో మంచి కనిపిస్తుందేమోనని
ఆశగా ఒక కంటితోనే చూస్తున్నా....!
కనిపిస్తుందంటారా......???

మీ - ఆకు(ఆదిత్య కుమార్)



## అంతా  శివమయం

శివుడే ఈ జగతికి మూలం మూలం
ఆదిపరాశక్తి మనకు దైవం దైవం
ఆపదలో ఆదుకునే ఆదిపురుషుడతడు
అడిగినంత కాదనక వరములిచ్చు దేవుడు

మన తల్లి భవానికి తోడుంటాడు
మన మదిలో తానెపుడూ కొలువుంటాడు
పిలిచినంత పలుకుతాడు పార్వతి విభుడు
ప్రార్థించినంతనే ముక్తి నొసుగు దేవుడు

హిమరాజు పుత్రికను మనువాడినాడు
హిమాలయాలంతటా విహరించుతాడు
స్మశాన వైరాగ్యం చూపుతాడు అతడు
కష్ట,సుఖాలలో నవ్వుతూనే ఉంటాడు

త్రినేత్ర రూపుడు త్రిశూల దారుడు
త్రిభువన పాలకుడు తిరుగాడే దేవుడు
గరళాన్ని కంఠాన నింపుకొన్న వాడు
శుభకరుడు శిరస్సున నెలవంక దారుడు

జటాఝూట దారి గంగనేలు వాడు
ఢమరుక నాదంతో చైతన్యం నింపుతాడు
అతనే లయకారుడు ఆనంద కారుడు
ఆదిశక్తి మెచ్చినోడు అతడే మన
పూజ్యుడు.

మీ - కొత్త శంకర్ రెడ్డి



## బాలలం

బాలలం మేము బాలలం
భారతజాతి వారసులం
స్వచ్ఛమైన మనసుకు సాక్షులం
బంగారు భవితకు పునాదులం

మీ -యం.సుజిత,10వ తరగతి





# పదాలు పలుకుదాం ఇలా...



**K.SHANKAR REDDY**, SA
ZPSS RAJESWARAPURAM


హాయ్ ఫ్రెండ్స్ ,

ఇంగ్లీష్ చదవడం వచ్చిన పిల్లలు వాటిని పలకడంలో తప్పులు చేస్తుంటారు. దానికి కారణం వాటిని పలకడం లో మెళుకువ తెలియక పోవడమే. ఈ శీర్షికలో మనం వాటి గురించి ప్రతి నెలా కొంత నేర్చుకుందాం........

ముఖ్యంగా ఇంగ్లీష్ పలికే ధ్వనులకు సంబంధించి PHONEME మరియు GRAPHEME అని రెండు పదాలుంటాయి. PHONEME అంటే SPEECH SOUND మరియు GRAPHEME అనగా WRITTEN REPRESENTATION OF SOUND. సాధారణంగా ఇంగ్లీష్ లో పలకడానికి మొత్తం దాదాపు 44 శబ్ధాలున్నాయి. తిరిగి వాటిని రెండు రకాలుగా విభజించవచ్చు. హల్లుల శబ్ధం, అచ్చుల శబ్ధం. గత నెలలో మనం హల్లులకి సంబంధించిన సౌండ్స్ కొన్ని చూశాం ........ మీరు వీటి ప్రకారం ప్రాక్టీస్ చేసి ఉంటారు. ఈ నెలలో అచ్చులకు సంబంధించినవి కొన్ని ....

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| /oi/ | oi<br>coin |  | oy<br>boy | uoy<br>buoy | | | | |
| /ow/ | ow<br>cow |  | ou<br>shout | ough<br>bough | | | | |
| /ə/<br><br>*(Schwa sound)* | er<br>ladder |  | ar<br>dollar | our<br>honour | or<br>doctor | i<br>dolphin | e<br>ticket |
| | | | u<br>cactus | ur<br>augur | re<br>centre | eur<br>chauffeur | |

'R' controlled vowels

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| /ã/ | air<br>chair |  | are<br>square | ear<br>pear | ere<br>where | eir<br>their | ayer<br>prayer |
| /ä/ | ar<br>car |  | a<br>bath | au<br>laugh | er<br>sergeant | ear<br>heart | |
| /û/ | ir<br>bird |  | er<br>term | ur<br>burn | ear<br>pearl | or<br>word | our<br>journey |
| | | | yr<br>myrtle | | | | |
| /ô/ | aw<br>paw |  | a<br>ball | or<br>fork | oor<br>door | ore<br>more | oar<br>board |
| | | | our<br>four | augh<br>taught | ar<br>war | ough<br>bought | au<br>sauce |
| /ēə/ | ear<br>ear |  | eer<br>steer | ere<br>here | ier<br>pier | | |
| /üə/ | ure<br>cure |  | our<br>tourist | | | | |

**TRICKY GRAPHEMES**


| Letter | | | |
|---|---|---|---|
| c | /k/ as in cat, cot, cup | /s/ as in city, cycle, cents | |
| x | /k//s/ as in box, fox, fix | /g//z/ as in example, exam | /z/ as in xylophone |
| q(u)* | /k//w/ as in queen | /k/ as in bouquet, marquis, cheque | |

* the q is always paired with the letter u.

మీ - శంకర్ రెడ్డి



# కథ చెపుతా..ఊ కొడతావా.....



మిత్రులారా! ఈ రోజుల్లో కథలు చెప్పేవారూ, వినేవారూ చాలా చాలా తక్కువైనారు. ముఖ్యంగా పిల్లలలో పఠనాశక్తి పెంచేందుకు కథలు ఎంతగానో ఉపయోగపడతాయని మా అభిప్రాయం. అందుకే ఈ శీర్షికలో పిల్లలు సొంతంగా రాసిన కథలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. తర్వాత సేకరించిన వాటికి ప్రాధాన్యం. ఐతే అవి సందేశాత్మకంగా గానీ, నీతి ప్రాధాన్యం కలవి గానీ అయి ఉండాలి.

**ఈ నెల కథ ......**

## నమ్మకద్రోహం



ఒక గద్ద, నక్క స్నేహితులు. గద్ద చెట్టుపైన గూడు కట్టుకుని ఉంటే, ఆ చెట్టు కిందే నక్క నివాసం ఏర్పరచుకుని ఉంటుంది.

కొన్నాళ్లకు నక్కకు పిల్ల పుట్టింది. సంతోషంతో ఆ బిడ్డను గద్దకు చూపించింది.

ఒకరోజు నక్క ఆహారం కోసం బయటికి వెళ్లింది. ఇదే అదనుఅనుకొని, గద్ద నక్కపిల్లను ఎత్తుకుపోయింది. ఆ పిల్లను చంపేసి తన పిల్లలకు పెట్టి, తనూ తిన్నది.

కాసేపటికి తిరిగి వచ్చిన నక్కకు పిల్ల కనిపించలేదు. గద్దను అడిగితే తనకూ తెలియదంది. కానీ గద్ద చేసిన ద్రోహాన్ని నక్క కనిపెట్టింది. అయినా ఏమీ చేయలేక మౌనంగా రోదించింది.


తర్వాతి రోజు తన గూటికి దగ్గర్లో కొంతమంది ఒక గొర్రెను బలిచ్చి, దాన్ని కాల్చడం గద్ద కంట పడింది. ఎలాగైనా ఒక ముక్కను ఎత్తుకుపోవాలని అనుకుంది. మెల్లగా వెళ్లి కాస్తంత మాంసాన్ని నోట కరచుకుని పైకెగిరింది. వాళ్లెక్కడ పట్టుకుంటారోనని భయపడి గబగబా గూటికి చేరింది.

అయితే మాంసాన్ని దొంగిలించేటప్పుడు దాని తోకలోని ఒక ఈకకు అంటుకున్న నిప్పు, ఎండు పుల్లలతో నిర్మించిన గూటికి అంటుకుంది. మంటలకు తాళలేక ఇంకా రెక్కలు రాని గద్దపిల్లలు కింద పడిపోయాయి. అది చూసిన నక్క వాటిని తినేసింది. కళ్లముందే పిల్లలు చనిపోవడం చూసిన గద్ద పెద్దగా ఏడ్చింది. ఆ రోజు తాను నక్కకు ద్రోహం చేయకుండా ఉండి వుంటే, ఈరోజు అది తన పిల్లల్ని కాపాడేది కదా అని తనలో తానే కుమిలిపోయింది.

**నీతి:** నమ్మినవాళ్లను మనం బాధపెడితే, చివరకు మనకూ బాధే మిగులుతుంది

**సేకరణ:** స్వాతి, 10వ తరగతి.

**మంచి మాట:** మీరు ఒక పనిని చేయగలను అని నమ్మితే......
సగం పని పూర్తయి పోయినట్లే......




## మెదడుకు మేత

ఇక్కడ ఇచ్చే వాటికి సమాధానాలను పిల్లలే రాసే విధంగా అందరు టీచర్లు ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం.

జవాబులను 27వ తేదీలోగా పంపగలరు.



# స్టూడెంట్ కార్నర్



హలో ఫ్రెండ్స్,

పిల్లలు తమ అభిప్రాయాలను నేరుగా చెప్పలేకపోవచ్చు. అలాగే కొందరు వారి అభిప్రాయాలకు ఇతరుల స్పందన ఎలా ఉంటుందో అని ఆలోచించే వారు ఉంటారు. ఈ శీర్షిక ద్వారా పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలుపగలరని మా నమ్మకం. అంతేకాక వారిలో తప్పులులేకుండా రాయాలనే జ్ఞానం పెరుగుతుంది.



హలో ఫ్రెండ్స్,

మాబడి నుండి విడుదలైన "మాబడి" పత్రిక అంటే నాకు చాలా ఇష్టం. ప్రతి నెలా సార్ ని అడుగుతున్నా పత్రిక ఎప్పుడొస్తుందా అని. అందులో అన్ని సబ్జెక్టుల విషయాలున్నాయి. పెద్దయ్యాక ఏమౌతావో అనేది కూడా బాగుంది. నేను ఈ సారి తప్పకుండా కథ సేకరిస్తాను. బడిలో జరిగిన కార్యక్రమాలు అన్నీ ఇందులో వస్తున్నాయి. మా సార్లందరికీ నా కృతజ్ఞతలు.

- సంధ్య, 8వ తరగతి.



హాయ్,

అక్టోబర్ 'మాబడి' పత్రికలో నాకు బొమ్మలు, కథ, పెద్దయ్యాక ఏమౌతావు అనేవి బాగా నచ్చాయి. పజిల్ చేద్దామంటే నాకు కొన్ని అర్థం కాలేదు. హిందీలో జోకులు కూడా నాకు అర్థం కాలేదు. ఈసారి నేను బొమ్మలు వేస్తాను. వచ్చే నెల పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తూ.......

- అనిల్ కుమార్, 7వ తరగతి.



హాయ్ ఫ్రెండ్స్,

అక్టోబర్ మాసపత్రిక "మాబడి" నాకు బాగా నచ్చింది. అందులో మూలకాల గురించి చెప్పడం బాగా నచ్చింది. వాటి గురించి మాకు తెలియని విషయాలు చాలా తెలుసుకున్నాను. పజిల్ లో అన్ని సబ్జెక్టుల విషయాలు ఉన్నాయి. నేను పూర్తి చేయడానికి ప్రయత్నించాను. అలాంటివి ఎప్పుడైనా చేస్తే మన మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

- అశోక్, 10వ తరగతి.



ఫ్రెండ్స్,

"మాబడి" పత్రికలో అంతే నాకు చాలా ఇష్టం. నేను ప్రతి చదువుతున్నాను. అందులో ఎన్నో తెలియని విషయాలు ఉంటున్నాయి. అక్టోబర్ నెలలో కథ బావుంది. బొమ్మలు బాగా వేస్తున్నారు. నేనూ ఈసారి వేస్తాను. ఇది అందరికీ ఎంతో ఉపయోగం. అందరూ దీన్ని చదవాలి

- తరణి,7వ తరగతి



హాయ్ ఫ్రెండ్స్,

నేను "మాబడి" మాసపత్రికలోని పజిల్ పూర్తి చేయడానికి ప్రయత్నించాను. కానీ కొన్ని రాకపోవడం వలన సమయానికి ఇవ్వలేక పోయాను. ఈసారి నేను తప్పక దాన్ని పూర్తి చేస్తా. మా ఫ్రెండ్స్ కూడా పత్రిక కోసం ఎదురుచూస్తుంటారు. చాలా చాలా బావుంది.

- యమున, 8వ తరగతి.



మైడియర్ ఫ్రెండ్స్,

'మాబడి' పత్రిక నాకు బాగా నచ్చింది. ఈ పత్రికకు నేను ఈసారి ఏవైనా కొత్త విషయాలు సేకరించి ఇస్తాను. అందరూ చదవాలి. ఎందుకంటే అన్ని సబ్జెక్టుల విషయాలు మనకు తెలియనివి ఇందులో ఉంటున్నాయి. అన్నీ ఒకే దగ్గర వుండటం నాకు బాగా నచ్చింది. మీరూ చదవండి.

- సంధ్య, 8వ తరగతి.

ఈ నెలలో ఈ పుస్తకం పై అభిప్రాయాలు చెప్పారు. ఇప్పుడిప్పుడే వారు వారి అభిప్రాయాలు చెప్పడానికి అలవాటు పడుతున్నారు. దయచేసి అందరూ సహృదయంతో గమనించగలరు.

**శుభవార్త:** ఈ నెల నుండే 'గెస్ట్ కాలం' పేరుతో శీర్షిక ప్రారంభం. మీరూ రచనలు పంపవచ్చు. త్వరపడండి.

టీచర్లు, విద్యార్థులూ రచనలు పంపవచ్చు.

ప్రతి నెలా ఒకటి టీచర్ ది, మరొకటి విద్యార్థిది తప్పక వుంటుంది.